www.vishalabharati.com
epaper:vishalabharati.com
శుక్రవారం, 10.05.2024
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 209

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

## కేజ్రీవాల్‌కి నిరాశ

- ఎన్నికల ప్రచారం ప్రాథమిక
- చట్టబద్ధమైన హక్కు కాదు
- చట్టం అందరికీ సమానమే
- సుప్రీంకోర్టు

**విశాల భారతి,నేషనల్ బ్యూరో:**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో గురువారం ఈడీ అఫిడవిట్ దాఖలు చేసింది. చట్టం అందరికీ సమానమేనని.. ఎన్నికల ప్రచారం అనేది రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక, చట్టబద్ధమైన హక్కు కాదని పేర్కొంది. ఎన్నికల ప్రచారం కోసం ఏ నాయకుడికి బెయిల్ ఇవ్వలేదని ఈడీ ఫిడవిట్‌లో తెలిపింది. ఏ రాజకీయ నాయకుడు ప్రత్యేక హోదాను క్లెయిమ్ చేయలేరని,



నేరాలకు పాల్పడితే ఇతర పౌరుల మాదిరిగానే రాజకీయ నాయకులను అరెస్టు చేయవచ్చని ఈడీ స్పష్టం చేసింది. ఎన్నికల మిగతా 2లో

# రిజర్వేషన్లు రాజ్యాంగం రద్దు కుట్ర



- మేధావుల త్యాగఫలితం రాజ్యాంగం
- విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు రాజ్యాంగం ద్వారానే వచ్చింది
- గత పదేళ్లుగా ఉద్యోగాల కల్పనను మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదు
- మహిళలకు ఖాతాల్లో రూ. లక్ష జమచేస్తాం
- మెదక్ నుంచి 1980లో మా నానమ్మ గెలిచింది
- ఇప్పుడు నీలం మధును గెలిపించండి
- నర్సాపూర్ సభలో రాహుల్ గాంధీ



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఈ దేశంలో రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన ప్రసంగించారు. ''గొప్ప మేధావులు ఏళ్ల తరబడి కృషి చేసి దేశానికి రాజ్యాంగం అందించారు. ఎంతో గొప్పదైన మన రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు. దేశంలో 90శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కటం లేదు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ మనకు రాజ్యాంగం ద్వారానే వచ్చాయి. దాంతో పాటు రిజర్వేషన్లు కూడా రద్దు చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయి. రిజర్వేషన్లు రద్దు చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయిస్తున్నారు. క్రమంగా అన్నింటినీ ప్రైవేటు పరం చేసి రిజర్వేషన్లు రద్దు చేయాలనేది భాజపా ఆలోచన. మోదీ పదేళ్లలో విమానాశ్రయాలు, పోర్టులు, భారీ పరిశ్రమలు విక్రయించారు. భాజపా కుట్రలను అడ్డుకునేందుకు ఇండియా కూటమి శాయశక్తులా పోరాడుతోంది. మోదీ పాలనలో కేవలం 2శాతం ఉన్న బిలియనీర్ల చేతిలోకి దేశ సంపద అంతా వెళ్తోంది. బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం. దేశంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించేందుకు గొప్ప పథకాన్ని రూపొందించాం. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక.. నిరుపేదలందరితో ఒక జాబితా రూపొందిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పేరును ఎంపిక చేసుకుని వారి బ్యాంకు ఖాతాలో రూ.లక్ష డిపాజిట్ చేస్తాం'' అని రాహుల్ గాంధీ తెలిపారు. బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు, రాహుల్ గాంధీ తెలిపారు. దేశంలోని నిరుపేదలందరితో ఒక జాబితా రూపొందిస్తామని, రైతులు దళితులు ఆదివాసీలు, మైనార్టీలతో ఒక జాబితా రూపొందిస్తామన్నారు. బ్యాంకు ఖాతాల్లో వేసిన డబ్బులతో మహిళలు ఎన్నో వస్తువులు కొనుగోలు చేస్తారని, మహిళల కొనుగోలు శక్తి పెరగటంతో పరిశ్రమల్లో వస్తు ఉత్పత్తి పెరుగుతుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి కోసం భారతీయ పరిశ్రమలను ప్రోత్సహిస్తామని, పరిశ్రమలను ప్రోత్సహిస్తే దేశంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. గత పదేళ్లుగా ఉద్యోగాల కల్పనను మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. మిగతా 2లో

## నీలం మధు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

- పక్కా ప్రణాళికతో ఎన్నికల ప్రచారం
- నర్సాపూర్ సభ విజయవంతం..కార్యకర్తల్లో నూతన ఉత్సాహం
- జన జాతర సభకు పోటెత్తిన జనసంద్రం
- ఆకట్టుకున్న రాహుల్, రేవంత్ ప్రసంగాలు



**పటాన్ చెరు(నర్సాపూర్), విశాలభారతి:**

పునర్వైభవమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది.. మెదక్ పార్లమెంట్ స్థానంపై కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టింది. కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ నేత నీలం మధు గెలుపే లక్ష్యంగా రాష్ట్ర నాయకత్వం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ ముందుకు సాగుతోంది. ప్రచారంలో భాగంగా గురువారం నర్సాపూర్‌లో నిర్వహించిన జన జాతర సభను పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులు చాలెంజ్ గా తీసుకొని గ్రాండ్ సక్సెస్ చేశారు. రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సభకు జనం పోటెత్తారు. జన జాతర సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఇద్దరు ప్రసంగాలు సాగినంతసేపు సభకు హాజరైన ప్రజలు హర్షద్వానాలు చేస్తూ తమ మద్దతు తెలిపారు. నీలం మధుకు మద్దతుగా నిర్వహించిన జనజాతర సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో కార్యకర్తలో నూతన ఉత్సాహం కనిపించింది. ఈ సభకు వచ్చిన స్పందనతో నీలం మధు గెలుపు ఖరారు అయిందని కాంగ్రెస్ శ్రేణులలో ధీమా కనిపిస్తోంది.

## మాకు 15 సెకన్లు చాలు

- ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీకి నవనీత్ కౌర్ మాస్ వార్నింగ్
- గంట ఇవ్వండి.. ఆమె ఏం చేస్తుందో చూద్దాం : అసద్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

15 నిమిషాల పాటు పోలీసులను తొలగిస్తే, మేం ఏం చేస్తామో చేసి చూపిస్తామని 11 ఏళ్ల క్రితం ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ ఓ సందర్భంలో వార్నింగ్ ఇచ్చారు. అయితే హిందువులను ఉద్దేశించి ఆయన వార్నింగ్ ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక ఆ వ్యాఖ్యలకు ఇప్పుడు బీజేపీ నేత నవనీత్ రాణా కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మాధవీ లత తరపున ప్రచారం చేస్తున్న ఆమె మాట్లాడుతూ.. 15 నిమిషాలు కాదు.. తమకు 15 సెక్షన్లు సరిపోతుందని నవనీత్ రాణా అన్నారు. మిగతా 2లో



## నాకేం తెలియదు

- తెల్లకాగితాల మీద సంతకాలు పెట్టించారు
- ఇదంతా బీజేపీ కుట్ర
- సందేశ్ ఖాళీ వ్యవహారంలో కీలక పరిణామం
- యూటర్న్ తీసుకున్న మహిళ

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్‌లో సందేశ్‌ఖాలీ ఆందోళనల వ్యవహారం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి మిగతా 2లో





## మోడీ.. ఒక్క రూపాయి ఇవ్వలే..

- ఎమోషన్ డ్రామాతో ఫూల్స్‌ను చేస్తున్నది
- ఆయన ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలైందా
- పదేళ్లలో దేశాన్ని సర్వనాశనం చేశారు
- గత ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఒక్కపైసా తేలే
- బండి సంజయ్‌కు భాష రాదు
- ఆయన పార్లమెంట్‌లో మాట్లాడినా ఎవరికీ అర్థం కాదు
- అరచేతిలో వైకుంఠం చూపి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- మళ్లీ రైతుల ఆత్మహత్యలు మొదలైనయ్
- గ్రామాల్లోకి బోర్లు వస్తున్నయ్
- అన్నదాతల సాగునీటి అవస్థల చూస్తే బాధగా ఉంది
- కరీంనగర్‌లో నిర్వహించిన రోడ్ షోలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఎమోషనల్ డ్రామాతో పదేళ్లుగా మోడీ సర్కారు ప్రజలను ఫూల్స్ చేస్తోందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కరీంనగర్లో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడారు. 'ఒకనాడు కాంగ్రెస్ నాయకులు నన్ను అవమానిస్తే కోపం వచ్చి తెలంగాణ పౌరుషం చూపించాలని రాజీనామా చేశా. ఉప ఎన్నిక వచ్చి పోటీ చేస్తే 2.50లక్షల మెజారిటీ ఇచ్చి నన్ను గుండెల్లో పెట్టుకొని తెలంగాణ ఉద్యమాన్ని లేపిన మిగతా 2లో

## మోడీ వర్సెస్ రాహుల్ మధ్య ఎన్నికలు

- రాహుల్‌వి పిల్ల చేష్టలు.. మోడీది గ్యారెంటీ
- తెలంగాణలో పచ్చి అబద్ధాలు చెప్పి పవర్ లోకి వచ్చారు
- 2 లక్షల రుణమాఫీ చేయలేదు.. రైతులకు 15వేల పంట సాయం అందించలేదు
- వరి పంటకు రూ. 500 బోనస్ ఇవ్వలేదు
- 70 ఏండ్లుగా కాంగ్రెస్ అయోధ్యను పక్కన పెట్టింది
- మేం రామమందిరం కట్టి చూపించాం
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

'రాహుల్ పిల్ల చేష్టల గ్యారంటీలు.. మోదీ గ్యారంటీల మధ్య జరుగుతున్న ఎన్నికలివి' అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా తయారైందని, ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ ఏం చెబుతారో దానిని తప్పకుండా చేస్తారని, రాహుల్ ఇచ్చిన గ్యారంటీలు అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ''రైతులకు మిగతా 2లో

# రిజర్వేషన్లు రాజ్యాంగం రద్దు కుట్ర





మొదటిపేజీ తరువాయి

గత కొన్ని దశాబ్దాలుగా మెదక్ ప్రాంతం బీజేపీ, బీఆర్ఎస్ చేతుల్లో మగ్గిపోయిందని, ఆ పార్టీల నుంచి విముక్తి పొందేలా ఈ దఫా కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సాపూర్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జనజాతర సభకు సీఎం హాజరై ప్రసంగించారు.ఈ క్రమంలోనే మాట్లాడిన రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష పార్టీల పార్లమెంట్ అభ్యర్థులపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. దుబ్బాక ప్రజలను మోసం చేసిన వ్యక్తే ఇవాళ మెదక్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, అక్కడ ఇచ్చిన హామీలు నెరవేర్చనందునే రఘునందన్ రావు ఓడిపోయారని అన్నారు. ప్రజల భూములు లాక్కున్న వ్యక్తి బీఆర్ఎస్ తరఫున ఎంపీగా పోటీలో ఉన్నారన్న సీఎం, భూనిర్వాసితులను మోసం చేసిన వెంకట్రామి రెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ డిపాజిట్లు గల్లంతు కావటం ఖాయమని ముఖ్యమంత్రి ఆరోపించారు.

## ఇందిరాగాంధీ హయాంలోనే మెదక్ అభివృద్ధి..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కోరారు. 1980లో మెదక్ నుంచి ఇందిరాగాంధీ ఘన విజయం సాధించారని, ఆమె ఎంపీగా ఉన్నప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. భెల్, ఇతర పరిశ్రమలు ఈ ప్రాంతానికి వచ్చాయన్నారు. గత 25 ఏళ్లుగా మెదక్ లోక్‌సభ స్థానం భారాస, భాజపా చేతిలో చిక్కి నలిగిపోయిందని వ్యాఖ్యానించారు. దుబ్బాక ప్రజలను మోసం చేసిన వ్యక్తే మళ్లీ మెదక్ భాజపా ఎంపీ అభ్యర్థిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కలెక్టర్‌గా ఉన్నప్పుడు ఈ ప్రాంత రైతులపై అక్రమ కేసులు పెట్టి హింసించిన భారాస ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఓడించి కేసీఆర్, హరీశ్‌రావుకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

# మోడీ వర్సెస్ రాహుల్ మధ్య ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

రూ.2 లక్షలు రుణమాఫీ అమలు కాలేదు. వారికి ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం ఇవ్వలేదు. వరి, గోధుమలకు రూ.500 బోనస్ అందించలేదు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను ఎన్నటికీ నెరవేర్చదు. ఆ పార్టీ 70 ఏళ్లుగా అయోధ్య విషయాన్ని పక్కన పెట్టింది. నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ మధ్య జరుగుతున్న ఎన్నికలివి. కుటుంబ అభివృద్ధి దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి మధ్య ఎన్నికలు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లకు పైగా స్థానాలు గెలుస్తాం. దేశవ్యాప్తంగా మొత్తం 400 లోక్‌సభ స్థానాలు సాధిస్తాం. తెలంగాణలో గత ఎన్నికల్లో 4 లోక్‌సభ సీట్లు గెలిచాం. ఈసారి 10కి పైగా గెలుస్తాం. రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్కోర్‌తో దేశంలో 400 సీట్లకు మార్గం సుగమం అవుతుంది. అబద్ధాలతో ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ యత్నిస్తోంది.

### ఆ మూడు పార్టీల మధ్య త్రికోణ బంధం

మోదీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు తొలగిస్తారని అవాస్తవాలు చెబుతున్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు నష్టం వాటిల్లుతుంది. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. రాజస్థాన్, తెలంగాణ ప్రజలకు కశ్మీర్‌తో ఏం సంబంధమని ఖర్గే ప్రశ్నించారు. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌లో త్రివర్ణ



పతాకం రెపరెపలాడేలా చేశాం. ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని మోదీ పరిసమాప్తం చేశారు. దేశాన్ని సురక్షితంగా ఉంచారు. కాంగ్రెస్, భారాస, మజ్లిస్ మధ్య త్రికోణ బంధం ఉంది. మూడు పార్టీలు హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహించవు. రద్దు చేసిన ట్రిపుల్ తలాక్‌ను పునరుద్ధరించేందుకు యత్నిస్తున్నారు.

### భారాస హయాంలో కుటుంబమే బాగుపడింది

భువనగిరి టెక్స్‌టైల్ పరిశ్రమల కోసం మోదీ కృషి చేశారు. రూ.1500 కోట్లతో జాతీయ టెక్స్‌టైల్ విధానం అమల్లోకి తెచ్చాం. భువనగిరి నుంచి భూపాలపల్లి వరకు జాతీయ రహదారి నిర్మించాం. బీబీ నగర్ ఎయిమ్స్ నిర్మించి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాం. జనగామ నుంచి భువనగిరి వరకు రైల్వే లైన్ల ఆధునికీకరణ చేపట్టాం. కొమురవెల్లిలో అత్యాధునిక రైల్వే స్టేషన్ నిర్మిస్తున్నాం. భారాస ప్రభుత్వ హయాంలో కుటుంబం మాత్రమే బాగుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఏటీఎంగా వాడుకుంటోంది'' అని అమిత్‌షా విమర్శించారు.

# మోడీ.. ఒక్క రూపాయి ఇవ్వలే..

మొదటిపేజీ తరువాయి

గడ్డ ఈ కరీంనగర్. ఉద్యమంలో కరీంనగర్ పాత్ర ఎన్నడూ మరిచిపోలేనిది'అని కేసీఆర్ గతాన్ని గుర్తు చేశారు. 'ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మూడు పార్టీలు మీ ముందున్నాయి. ఇందులో దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ఒకటి. పదేళ్ల కిందట ఈ దేశానికి ప్రధానిమంత్రి అయిన మోడీ 150 హామీలు ఇచ్చారు. ఏ ఒక్క హామీ అన్న నెరవేరిందా? పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరల పెరిగాయి. పేదలు బతకలేని పరిస్థితి వచ్చింది తప్ప అచ్చేదిన్ రాలేదు. వికసిత్ భారత్ కాలేదు కానీ.. విఫల భారత్ అయ్యింది.పాకిస్తాన్ చిన్న దేశం. ఒక్క జాపట్ కొడితే 25 ఏళ్లు మన తెరువురారు. ఆ దేశాన్ని చూపించి ఓ ఎమోషనల్ డ్రామా చేసి మనల్ని పదేళ్లుగా ఫూల్స్ చేస్తున్నారు. యువకులు, విద్యావంతులు, మేధావులు, కరీంనగర్ పట్టణంలోని రచయితలు ఈ విషయంపై ఆలోచన చేయాలి. మోడీ చేసే ఎమోషనల్ బ్లాక్ మెయిల్ క్యారీ ఎవరికీ మేలు జరగదు. ఈ దేశం ఇప్పటికే సర్వనాశనం అయింది. మోడీ కంటే ముందున్న 14 మంది ప్రధానమంత్రులు కేవలం 55 లక్షల కోట్ల అప్పు చేశారు. కానీ పదేళ్లలో మోడీ సర్కారు రూ.105లక్షల కోట్ల అప్పు చేసింది. రూపాయి విలువ పడింది. ఎగుమతులు భారత్ నుంచి నిలిచిపోయాయి. దిగుమతులు భారీగా పెరిగాయి. విదేశీ మారకద్రవ్యం నిలువ తగ్గిపోయాయి. ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఒక్కటీ చేయలేదు. ఏ ఒక్క వర్గానికి దళితులు, గిరిజనులకో, మహిళలకో, పేదలకో, మైనారిటీలకో.. రైతులకో మేలు జరుగలేదు'అని కేసీఆర్ ఆరోపించారు.

### మోడీ.. మాఫీకా సౌదాగర్

ఢిల్లీలో ధర్నా చేస్తే.. 750 మంది రైతులను మోడీ పొట్టనపెట్టున్నారని కేసీఆర్ విమర్శించారు. 'యూపీలో ఎన్నికలుంటే అదే రైతులకు క్షమాపణలు వేడుకొన్న మోడీ అప్పుడు గట్టెక్కారు. ఆయనకు అప్పుడు



బిరుదు ఇచ్చారు. మాఫీకా సౌదాగర్ అని. ఈ రకంగా ఆయనకు ఓట్లు అవసరం ఉన్నప్పుడు.. డ్రామాలు, వేషాలు కట్టి ప్రజల మధ్య చీలికలు తెచ్చి.. మతవిద్వేషాలు పెంచి.. ఒకరకమైన ద్వేషపూరిత వాతావరణం నింపుతారు. బీజేపీ ఎజెండాలో పేదల మాట ఉండదు. కార్పొరేట్ల కోసం రూ.15లక్షల కోట్ల రుణాలను ఆయన మాఫీ చేస్తారు. కానీ రైతులకు రూపాయి ఇవ్వలేదు. మేధావులు ఆలోచించాలని కోరుతున్నా' అని కేసీఆర్ అన్నారు.

### నలుగురు గెలిచి ఏం చేశారు?

గత లోక్సభ ఎన్నికల్లో నలుగురు బీజేపీ ఎంపీలు గెలిచారని.. వారు రాష్ట్రానికి నాలుగు రూపాయల పనైనా చేశారా అని కేసీఆర్ ప్రశ్నించారు. 'కరీంనగర్లో గెలిచిన బండి సంజయ్ వల్ల అభివృద్ధి జరిగిందా? పైసా పని అయ్యిందా? ఒక్కనాడైనా పార్లమెంట్‌లో ఆయన మాట్లాడారా? ఆయన మాట్లాడితే మనకే అర్థం కాదు. హిందీనో, ఇంగ్లిషో, తెలుగో తెలియదు. మనకే అర్థం కాకపోతే పార్లమెంట్‌లో వాళ్లకు అర్థమవుతుందా? అలాంటి వ్యక్తిని మళ్లీ పార్లమెంట్‌కు పంపుదామా? తెలంగాణ కోసం 2001 నుంచి ఉద్యమంలో అడుగడుగనా పాలుపంచుకున్న వినోద్‌ను పంపుదామా? కరీంనగర్ గడ్డ ఆలోచించాలి.ఇప్పటికే నష్టపోయాం. మళ్లీ దెబ్బతినవద్దని కోరుతున్నా'అని కేసీఆర్ అన్నారు.

### ట్యాంకర్లను చూస్తే కన్నీళ్లొస్తున్నాయి..

అరచేతిలో వైకుంఠం చూపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని కేసీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఉన్న పథకాలన్నింటిని ప్రస్తుత సర్కారు నిలిపివేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో గ్రామాల్లోకి మళ్లీ బోర్లు వస్తున్నాయని.. రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతకాలం ఉన్న కరెంటు ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మిషన్ భగీరథ నీళ్లు ఏమైపోయాయని, మళ్లీ బిందెలు పట్టుకుని పోవడం, ట్యాంకర్లు రావడం చూస్తుంటే కనీళ్లు వస్తున్నాయన్నారు. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులు చూస్తుంటే బాధ కలుగుతోందని కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు.



# పద్మవిభూషణ్ అందుకున్న మెగాస్టార్ చిరంజీవి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే పద్మవిభూషణ్ పురస్కారాన్ని టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి అందుకున్నారు. దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా పద్మవిభూషణ్ అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమానికి చిరంజీవి తన సతీమణి సురేఖ, కుమారుడు రామ్ చరణ్, కోడలు ఉపాసనతో కలిసి విచ్చేశారు. అందుకోసం బుధవారం సాయంత్రమే దిల్లీ చేరుకున్నారు చిరంజీవి. భారత గణతంత్ర్య దినోత్సవం వేళ దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల ప్రదానోత్సవం రెండో విడత కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవితో పాటు ప్రఖ్యాత నృత్యకారిణి, సీనియర్ నటీమణి వైజయంతిమాల బాలి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులు మీదుగా పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో పాటు పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌కి నిరాశ

మొదటిపేజీ తరువాయి

ప్రచారానికి మాత్రమే కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం సమానత్వ పాలనకు విరుద్ధమని దర్యాప్తు సంస్థ అఫిడవిట్‌లో పేర్కొంది.మంగళవారం ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి అని.. అతడు సాధారణ నేరస్తుడు కాదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇదిలా ఉండగా.. అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పు సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయనున్నారు. అరెస్టును సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను అదే రోజు నిర్ణయం తీసుకోనున్నట్లు జస్టిస్ సంజీవ్ ఖన్నా పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు వీలుగా ఢిల్లీ సీఎం మధ్యంతర బెయిల్‌ను కోరారు. ఆయన తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు విపించారు. ఈడీ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు బెయిల్‌ను వ్యతిరేకించారు.

# నేడు మోడీ రాక

- నారాయణపేట, ఎల్బీ స్టేడియంలో సభ
- రేపు తెలంగాణకు అమిత్ షా
- వనపర్తి, వికారాబాద్ లో ప్రచారం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

ప్రధాని మోడీ శుక్రవారం తెలంగాణలో పర్యటించనున్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ తరుపున ప్రచారం నిర్వహించనున్నారు. గుల్బర్గా విమానాశ్రయం నుంచి శుక్రవారం మధ్యాహ్నం 3:05 గంటలకు మోడీ నారాయణపేటకు చేరుకుంటారు. 3:15 నుంచి 4:05 వరకు నారాయణపేట బహిరంగ సభలో ప్రధాని పాల్గొని ప్రసంగిస్తారు. ఆ సభ అనంతరం 5:10 గంటలకు హెలికాప్టర్ లో హైదరాబాద్ కి మోడీ చేరుకుంటారు. 5:30 గంటల నుంచి 6:20 వరకు ఎల్బీ స్టేడియంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. 6:40 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి భువనేశ్వర్ కి



మోడీ వెళ్లనున్నారు. ఇదిలా ఉండగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి రోజైన 11వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణకు రానున్నారు. చివరి రోజు వనపర్తి, వికారాబాద్ లలో ప్రచారం నిర్వహించనున్నారు. మోడీ, అమిత్ షా వరుస పర్యటనలు పార్టీకి ప్లస్ అవుతాయని భావిస్తున్నారు.

# మాకు 15 సెకన్లు చాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌ను పాకిస్థాన్‌గా మార్చకుండా ఉండేందుకు మాధవీ లత అడ్డుకుంటుందని కూడా రాణా అన్నారు. కాంగ్రెస్‌కు కానీ ఎంఐఎంకు కానీ ఓటేస్తే, పాకిస్థాన్‌కు అనుకూలంగా ఓటేసినట్లు అవుతుందని నవనీత్ అన్నారు. 39 సెకన్ల వీడియోను రాణా తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. ఆ పోస్టును ఓవైసీ సోదరులకు కూడా ట్యాగ్ చేశారు. నవనీత్ రాణా చేసిన కామెంట్‌కు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కౌంటర్ ఇచ్చారు. నవనీత్ రాణాకు 15 సెకన్ల సమయం ఇవ్వాలని ప్రధాని మోదీని కోరుతున్నట్లు చెప్పారు. ఆమె ఏం చేస్తుంది, 15 సెకన్లు కాదు, గంట ఇవ్వండి, వాళ్లు ఏం చేస్తారో మాకు కూడా చూడాలని ఉందని, ఇక్కడేమైనా మానవత్వం మిగిలి ఉందా, ఎవరూ భయపడేది లేదు, మిమ్మల్ని ఎవరూ అడ్డుకోవడం లేదని అసద్ అన్నారు.

# నాకేం తెలియదు

మొదటిపేజీ తరువాయి

తెలిసిందే. ఇదంతా బీజేపీ కుట్రేనని ఇటీవల తృణమూల్ కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. ఇప్పుడు ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది. తమపై అకృత్యాలకు పాల్పడ్డారంటూ టీఎంసీ నేతలపై ఫిర్యాదు చేసిన ముగ్గురు మహిళల్లో ఒకరు తాజాగా తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారు. తాను ఎలాంటి వేధింపులకు గురికాలేదని, స్థానిక భాజపా కార్యకర్తలు తనతో బలవంతంగా తెల్ల కాగితంపై సంతకం చేయించారని ఆరోపించారు. ''బీజేపీ మహిళా మోర్చా విభాగానికి చెందిన కొందరు నేతలు, ఇతర కార్యకర్తలు ఆ మధ్య మా ఇంటికి వచ్చారు. పీఎంఏవైలో పేరును చేర్చుతామంటూ తెల్లకాగితంపై నా సంతకం తీసుకున్నారు. ఆ తర్వాత పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి టీఎంసీ నేతలపై లైంగిక వేధింపుల ఫిర్యాదు చేయించారు. నేనెప్పుడూ రాత్రివేళ ఆ పార్టీ ఆఫీసుకు వెళ్లలేదు. నాపై ఎలాంటి అకృత్యాలు జరగలేదు'' అని ఆ మహిళ పేర్కొన్నారు. తన వల్ల తప్పు జరిగిందని తెలుసుకుని ఇప్పుడు కేసును వెనక్కి తీసుకున్నానని చెప్పారు. ఈ విషయం తెలిసి కొందరు భాజపా నేతలు తనను బెదిరిస్తున్నానని, తనకు రక్షణ కల్పించాలని కోరుతూ పోలీసులకు మరో ఫిర్యాదు చేశారు. ఆ మహిళ ఆరోపణలను భాజపా నాయకులు ఖండిస్తున్నారు. ఇదిలా ఉండగా.. సందేశ్‌ఖాలీ ఘటన భాజపా కుట్ర అని ఆరోపించిన టీఎంసీ.. ఇటీవల స్టింగ్ ఆపరేషన్‌కు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో విపక్ష నేత సువేందు అధికారి ఉన్నట్లు భాజపా మండల శాఖ అధ్యక్షుడు గంగాధర్ వ్యాఖ్యానించడం ఈ వీడియోలో కనిపించింది. షాజహాన్ షేక్ సహా ముగ్గురు తృణమూల్ నేతలపై



అత్యాచార ఆరోపణలు చేసేలా స్థానిక మహిళలను ప్రేరేపించాలని సువేందు తనకు సూచించినట్లు అతడు ఆ వీడియోలో చెప్పారు.

### ఈసీని ఆశ్రయించనున్న టీఎంసీ..

ఈ నేపథ్యంలో సందేశ్‌ఖాలీ వ్యవహారంపై టీఎంసీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించనుంది. వీడియో ఆధారంగా భాజపా నేత సువేందు, ఇతరులపై ఫిర్యాదు చేస్తామని టీఎంసీ వర్గాలు గురువారం వెల్లడించాయి. ఈ మేరకు ఈసీకి లేఖ రాస్తామని తెలిపాయి. అయితే, ఈ వీడియోను భాజపా నేతలు ఖండిస్తున్నారు. అది మార్ఫింగ్ వీడియో అని, కృత్రిమ మేధ (ఏఐ)తో తన స్వరాన్ని రూపొందించి, అందులో పెట్టారని భాజపా మండల శాఖ అధ్యక్షుడు గంగాధర్ ఆరోపించారు. దీనిపై సీబీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# హస్తం గూటికి శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ




## కండువా కప్పిన ఉత్తమ్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వేలాది మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆయన తెలిపారు. శంకరమ్మకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. శంకరమ్మ కుటుంబం రాష్ట్రానికి చేసిన త్యాగం కాంగ్రెస్ పార్టీ మరవదని ఆయన పేర్కొన్నారు. గురువారం గాంధీభవన్లో మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి సమక్షంలో శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఉత్తమ్కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ ..తెలంగాణ ప్రజలను మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని విమర్శించారు. రిజర్వేషన్ల విషయంలో జనాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'తెలంగాణ ప్రజలకు బీజేపీ ఏమీ చేయలేదు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతోంది. దానిని జీర్ణించుకోలేకే బీజేపీ ఏదేదో మాట్లాడుతోంది. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఈ ఎన్నికల్లో మేం అద్భుత విజయం సాధించడం ఖాయం. మా పార్టీకి అత్యధిక మెజార్టీ వస్తుందని అనేక సర్వేలు చెబుతున్నాయి'అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



# ప్రాంతీయ శక్తులు బలంగా ఉండాలి

- అప్పడే రాష్ట్రాల అభివృద్ధి
- కేంద్రంతో కేసీఆర్ బలంగా కొట్లాడారు
- ఇప్పుడు రోడ్డు వేయాలన్నా ఢిల్లీకి వెళ్లి అడగాలి
- హిందువు అయినా ముస్లిం అయినా ఒకేలా చూడాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాల్సి ఉంది.. నాలుగు ప్రాజెక్టులు రాష్ట్రానికి రావాలంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కాదు. ఎందుకంటే వారు ఢిల్లీ గులామ్‌లు. ఇదే గులాబీ కండువా ఎగిరితే.. పార్లమెంట్ లో మన గొంతు వినబడుతుంది. కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలంటేకే కేసీఆర్ సైనికులు పార్లమెంట్ లో ఉండాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో ఏర్పాటు చేసిన యూత్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటే.. ఇన్వర్టర్, జనరేటర్, క్యాండిల్ లైట్, టార్చ్ లైట్, పవర్ బ్యాంక్, ఛార్జింగ్ బల్బ్ అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం కరెంట్ ఉండదు. పార్లమెంట్ ఎన్నికలు రాగానే.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలని అడుగుతున్నారు. కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ సాధించుకోవాలంటే పార్లమెంట్ లో మనం శాసించే పరిస్థితి ఉండాలన్నారు. 17 ఎంపీలను గెలిపించాలన్నారు. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు కలిసి కేసీఆర్ పార్టీ తెలంగాణలో 17 సీట్లు గెలిచినా.. ఢిల్లీలో బిల్లు పాస్ కావాలంటే 272 మంది మద్దతు ఉండాలి కదా..? తెలంగాణ ఎలా తెస్తాడు అని హేళన చేశారు. కానీ 2004లో ఐదుగురు ఎంపీలు గెలిచారు. కేసీఆర్ ఢిల్లీకి పోయి 32 పార్టీలకు చెందిన 272 మంది ఎంపీలను ఒప్పించి 2014లో కేసీఆర్ తెలంగాణను సాధించారు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ , బీజేపీ ఎంపీలు.. రాహుల్ గాంధీ, మోదీ చెప్పింది చేస్తారు. తెలంగాణ గురించి దమ్మున్న నాయకులే కొట్లాడుతారు. జూన్ 2వ తేదీ తర్వాత కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేసి తన గుప్పిట్లో పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నది. కేంద్ర పాలిత ప్రాంతం అయితే.. హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుంది. ఒక్క చిన్న పని కూడా చేసుకునేందుకు అవకాశం ఉండదు. మోరీ, నాలా నిర్మించాలన్నా, రోడ్డు వేయాలన్నా ఢిల్లీకి పోయి అడగాలి. కేంద్ర పాలిత ప్రాంతం ప్రతిపాదనను అడ్డుకోవాలంటే గులాబీ జెండా పార్లమెంట్‌లో ఎగరాలి. రాగిడి లక్ష్మారెడ్డి గెలవాలని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్‌తో బీజేపీ ఆటలు సాగలేదు.. సాగవు కూడా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రాంతీయ శక్తులు బలంగా ఉండడం వల్ల ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో మోదీ ఆటలు సాగలేదని కేటీఆర్ పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన యూత్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల్లో ఉండే పేదల రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఆలోచనలో బీజేపీ ప్రభుత్వం ఉంది. అవసరమైతే రాజ్యాంగాన్ని తీసిపాడేయాలని ఆలోచిస్తున్నారు. రిజర్వేషన్లు ఉండాలంటే బీఆర్ఎస్ గెలవాలి. ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలను బీజేపీ పడగొట్టి.. అధికారం చేజిక్కించుకుంది. కేసీఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేశారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని, జార్ఖండ్‌లో, తమిళనాడులో, ఢిల్లీలో కూడా ప్రభుత్వాలను పడగొట్టాలని ప్రయత్నం చేశారు. కేసీఆర్, కేజ్రీవాల్, మమత, హేమంత్ సోరెన్, స్టాలిన్ లాంటి నాయకుల వద్ద బీజేపీ ఆటలు సాగలేదు. ప్రాంతీయ శక్తులు బలంగా ఉండడం వల్లే మోదీ ఏం చేయలేకపోయారు. మోదీతో కొట్లాడే దమ్ము రాహుల్ గాంధీకి లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఈ పదేండ్ల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు ఒక్క పని కూడా చేయలేదు. దవాఖానా, గుడి కట్టలేదు. పరిశ్రమలు కూడా తేలేదు. ఓటు ఎందుకు వేయాలంటే రామ మందిరం కట్టామని చెబుతున్నారు. మతం పేరు మీద రాజకీయాలు చేస్తున్నారు. రాముడు రాజధర్మం పాటించమని చెప్పారు. హిందువైనా, ముస్లిం అయినా ఒకటే తీరుగా చూడాలి. అదే విధంగా తెలంగాణ గుజరాత్‌ను కూడా ఒకటే తీరుగా చూడాలి. హైదరాబాద్‌కు వరద వస్తే ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదు. అదే గుజరాత్‌కు వరద వస్తే వెయ్యి కోట్లు సాయం చేసిండు. వాట్సాప్‌లో రామమందిరం, అయోధ్య ఫొటోలు రాగానే ఆగం కావొద్దు. కేసీఆర్ యాదాద్రి కట్టలేదా..? మరి కేసీఆర్ యాదాద్రిని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయలేదు కదా..? ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేని మోదీకి ఎందుకు ఓటేయాలి..? కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు. మరి ఈటల రాజేందర్‌కు ఎందుకు ఓటేయాలి..? అని కేటీఆర్ నిలదీశారు.

# కుమారుడితో ఓటు వేయించిన బీజేపీ నేత..

- సోషల్ మీడియా వీడియో వైరల్
- ఈసీ తక్షణమే చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ డిమాండ్
- మధ్యప్రదేశ్‌లో ఘటన

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**



బీజేపీ నేత ఒకరు తన కుమారుడితో ఓటు వేయించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీజేపీ నేత చర్యను కాంగ్రెస్ పార్టీ నేత తప్పుపట్టారు. చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్(ఈసీ)ను డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. భోపాల్‌లోని బెరాసియా లోక్‌సభ నియోజకవర్గానికి మంగళవారం పోలింగ్ జరిగింది. బీజేపీకి చెందిన పంచాయితీ నాయకుడైన వినయ్ మెహర్ తన కుమారుడితో కలిసి పోలింగ్ బూత్‌కు వెళ్లారు. తన తరుపున కుమారుడితో ఓటు వేయించారు. ఈవీఎంపై బీజేపీ గుర్తు ఉన్న బటన్‌ను ఆ బాలుడు నొక్కాడు. తర్వాత ఓటు నమోదైందా? లేదా? అన్నది వీవీపాట్‌లో చూసుకున్నారు.కాగా, బీజేపీ నేత వినయ్ మెహర్ మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన ఈ వీడియో క్లిప్‌ను ఆయన ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత కమల్ నాథ్ మీడియా సలహాదారుడైన పీయూష్ బాబెలే ఆరోపించారు. ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో ఆయన షేర్ చేశారు. తండ్రితోపాటు పిల్లవాడ్ని, మొబైల్ ఫోన్ రికార్డింగ్‌ను పోలింగ్ బూత్‌లో ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ (ఈసీ)ను పిల్లల ఆట వస్తువుగా బీజేపీ మార్చిందని విమర్శించారు. దీనిపై ఏమైనా చర్య తీసుకుంటారా? అని నిలదీశారు. మరోవైపు సోషల్ మీడియాలో వైరల్ అయిన ఈ వీడియో క్లిప్‌పై జిల్లా కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్ సింగ్ స్పందించారు. దీనిపై దర్యాప్తునకు ఆదేశించారు. ఆ పోలింగ్ బూత్ వద్ద ఉన్న ప్రిసైడింగ్ అధికారి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు

# ఆర్టీసీ బస్ ఎక్కిన రాహుల్ గాంధీ

**విశాలభారతి, హైదరాబాద్ బ్యూరో:**



పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా, సరూర్‌నగర్ జన జాతర సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. సరూర్‌నగర్ సభ అనంతరం హైదరాబాద్ సిటీ బస్సులో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సందడి చేశారు. తిరుగు ప్రయాణంలో దిల్‌సుఖ్‌నగర్ వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులకు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ కరపత్రాలు అందించారు.తెలంగాణలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం గురించి మహిళలను రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన యువ న్యాయ్, కిసాన్ న్యాయ్, నారీ న్యాయ్, శ్రామిక్ న్యాయ్ గురించి ప్రయాణికులకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా రాహుల్, రేవంత్‌తో ప్రయాణికులు ఫొటోలు దిగారు.

# కాంగ్రెస్ గూటికి ఆత్మారాంనాయక్

- బీజేపీని వీడిన ఆసిఫాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి
- పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీజేపీకి షాక్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



లోక్ సభ ఎన్నికల సమయంలో బీజేపీ గట్టి షాక్ తగిలింది. ఆసిఫాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆత్మారాంనాయక్ కాషాయపార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రాజీనామా చేశారు. అనంతరం హైదరాబాద్ లో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీని సైతం ఆత్మారాం నాయక్ కలిశారు. ఇదిలా ఉండగా ఆత్మారాం నాయక్ 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీజేపీ తరుపున పోటీచేశారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు మరో మూడ్రోజులు మిగిలి ఉన్న తరుణంలో ఆయన పార్టీ మారండంతో బీజేపీకి షాక్ తగిలినట్లయింది. ఇప్పటికే ఆదిలాబాద్ స్థానాన్ని సిట్టింగ్ కు కాకుండా మరో పార్టీ నుంచి వచ్చిన నేతకు ఇవ్వడంతో స్థానికంగా కాస్త వ్యతిరేకత ఏర్పడింది. కాగా ఆ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థి పార్టీ మారడంతో మరింత షాక్ తగిలినట్లయింది.



# ఆర్మూర్ లో జీవన్ రెడ్డి మాల్ సీజ్ కు రంగం సిద్ధం

- బకాయి చెల్లించాలని నెల రోజుల కిందట లీజు దారుడు నోటీసు
- మాల్ బకాయి.. దాదాపు3 కోట్ల 14 లక్షలు..

**ఆర్మూర్, విశాల భారతి.**

ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రం ఆర్టీసీ డిపో ప్రక్కన గల జీవన్ రెడ్డి మాల్ ను సీజ్ చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. దాదాపు నెలరోజుల కిందటే లీజు దారుడికి విశ్వజిత్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కు మాల్ లీజు డబ్బులను చెల్లించాలని ఆర్టీసీ అధికారులు నోటీసులను జారీ చేశారు. అదేవిధంగా అద్దె బకాయిలు చెల్లించాలని లీజు దారుడికి నోటీస్ పంపిన స్పందించక పోవడంతో హైదరాబాద్ ఆర్టీసీ ఉన్నతాధి అధికారుల ఆదేశాల హైదరాబాద్ నుంచి వచ్చిన ఆర్టీసీ అధికారులు, ఆర్మూర్ ఆర్టీసీ డిపోకు చెందిన అధికారులు గురువారం ఆర్మూర్ లోని జీవన్ రెడ్డి మాల్ ను సీజ్ చేశారు. గురువారం ఉదయం జీవన్ రెడ్డి మాల్ లో దుకాణాలను ఏర్పాటు చేసుకున్న దుకాణ దారులకు ఆర్టీసీ అధికారులు మాల్ ను సీజ్ చేస్తున్నట్లు చెప్పారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జీవన్ రెడ్డి మాల్ ను సీజ్ చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు ఆర్మూర్ లోని జీవన్ రెడ్డి మాల్ లోని దుకాణా దారులకు చెప్పారు. ఆర్టీసీ సంస్థకు లీజు దారుడు 3 కోట్ల 14 లక్షల బకాయి ఉన్నట్లు ఆర్టిసి అధికారులు తెలిపారు. ఆర్టీసీ మాల్ ను సీజ్ చేసేందుకు హైదరాబాద్ నుంచి వచ్చిన ఆర్టీసీ ప్రత్యేక అధికారులతో ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం శంకర్, ఆర్మూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు, డిపో సూపర్వైజర్ పారు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఉద్యోగులు ఉన్నారు. ఆర్టీసీకి లీజు దారుడు బకాయి ఉన్న బకాయిలు చెల్లించడానికి దుకాణ యజమానుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు సాయంత్రం వరకు గడువు ఇస్తూ నోటీసును మాల్ లోని దుకాణా దారులకు ఆర్టీసీ అధికారులు గురువారం అందజేశారు. ఆర్మూర్ ఆర్టీసీ స్థలాన్ని లీజు తీసుకొని మాల్ ను నిర్మించిన ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆర్టీసీ అధికారుల మాల్ సీజ్ ఘటనపై పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ఏ విధంగా స్పందిస్తారని ఆర్మూర్ ప్రాంత ప్రజలు చర్చించు కుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి లీజుకు తీసుకొని నిర్మించిన జీవన్ రెడ్డి మాల్ అద్దె బకాయిలు చెల్లించకపోవడంతో నోటీసు అందజేసి ఆర్టీసీ ఉన్నతాధికారులు సీజ్ చేయడంతో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఏ విధంగా స్పందిస్తారని వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌వి ఎన్నికల జిమ్మిక్కులు

- కేసీఆర్ మాటలు విని జనం నవ్వుకుంటున్నారు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



బీఆర్ఎస్ ఎన్ని తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేసినా తనకు, బీజేపీకి ఎలాంటి ఢోకా లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఎల్బీ స్టేడియంలో శుక్రవారం ప్రధాని మోడీ సభ నేపథ్యంలో గురువారం ఆయన రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తో కలిసి సభాస్థలిని పరిశీలించారు. ఈసందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నికల జిమ్మిక్కులు చేస్తూ బట్టకాల్చి మొహం మీద పడేసే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. గాడిద గుడ్డు ప్రచారం కాంగ్రెస్ కే పరిమితమవుతుందని, తెలంగాణ ప్రజలెవరూ దాన్ని పట్టించుకోవడం లేదని చురకలంటించారు. హైకమాండ్ ఆదేశాలతో 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రజలను కలిశామన్నారు. కాంగ్రెస్ కు విమర్శించడానికి ఏమీలేకనే దుష్ప్రచారాలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. రిజర్వేషన్ల అంశంపైనా కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేసిందని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాటలను ఏ ఒక్కరూ సీరియస్ గా తీసుకోవడం లేదన్నారు. రిజర్వేషన్ల అంశంపై డైరెక్ట్ చేసిన రాహుల్ గాంధీ సినిమా ఫ్లాప్ అయిందన్నారు. కాంగ్రెస్.. సెకండ్, థర్డ్ ప్లేస్ వస్తుందని భావించి.. రేవంత్ రిజర్వేషన్ల అంశాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు. ఇకపోతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలను ప్రజలు ఎవరూ సీరియస్ గా తీసుకోవడం లేదని, నవ్వుకుంటున్నారని కిషన్ రెడ్డి చురకలంటించారు.

# శ్యాం పిట్రోడాను దేశ బహిష్కరణ చేయాలి

- శ్యాం పిట్రోడా వి కాంగ్రెస్ మాటలు
- రాహుల్ గాంధీకి పాకిస్తాన్ మద్దతు
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



దక్షిణ భారత ప్రజలు ఆఫ్రికన్స్, ఈశాన్య ప్రాంతానికి చెందిన వారు చైనీయులు, ఉత్తర భారత ప్రజలను శ్వేత జాతీయులుగా శ్యాం పిట్రోడా పోల్చడంపై రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఘాటు విమర్శలు చేశారు. ఆయనవి యూజ్ లెస్ వ్యాఖ్యలంటూ ఫైరయ్యారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల వేళ ప్రజలను రెచ్చగొట్టే విధంగా శ్యాం పిట్రోడా మాట్లాడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శ్యాం పిట్రోడా నెహ్రూ కుటుంబానికి అత్యంత సన్నిహితుడని, ఇవి ఆయన మాటలు కాదని, కాంగ్రెస్ విధానాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించలేదని, శ్యాం పిట్రోడా రాజీనామా అనేది కేవలం నష్ట నివారణ చర్యగా ఆయన పేర్కొన్నారు. శ్యాం పిట్రోడాను దేశ బహిష్కరణ చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీకి సలహాదారుడిగా ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వెనుక ఉన్న మతలబేంటని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తికి లోక్ సభకు పోటీ చేసే అవకాశం కల్పించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశ వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే నాయకులకు కాంగ్రెస్ టికెట్లు ఇవ్వడమంటే ఇంతకంటే దిగజారుడు తనమేంటని ఆయన విమర్శలు చేశారు. కాంగ్రెస్ దేశాన్ని ఇండియా, పాకిస్తాన్ గా ముక్కలు చేసిందని ఆయన వ్యాఖ్యానించారు. దీనికి తోడు సీఎం రేవంత్ సందట్లో సడేమియా మాదిరిగా ఓట్ల కోసం ఒక్క వర్గాన్ని రెచ్చగొడుతున్నారని లక్ష్మణ్ ధ్వజమెత్తారు. సమాజాన్ని విభజించి రాజకీయాలు సాధించడం కాంగ్రెస్ కు పరిపాటిగా మారిందన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కంటే నెహ్రూ పాత్ర ఎక్కువ ఉందని శ్యాం పిట్రోడా మాట్లాడితే కాంగ్రెస్ నోరు కూడా మెదపలేదని ఫైరయ్యారు. రేవంత్ కొత్తగా కాంగ్రెస్ లో చేరారని, ఆయన కాంగ్రెస్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. రాహుల్ గాంధీకి పాకిస్తాన్ మద్దతు తెలుపుతోందని, దీన్ని బట్టి చూస్తే రాహుల్ కి పాకిస్తాన్ పై ఉన్న ప్రేమ భారత్ పై లేదని అర్థమవుతోందని విమర్శలు చేశారు. మోడీ వికసిత భారత్ అంటుంటే.. కాంగ్రెస్ విభజిత్ భారత్ నినాదంతో ముందుకు వెళ్తోందని లక్ష్మణ్ ధ్వజమెత్తారు.

# పసిడి ఇల్లీగల్ జీరో దందా..

- ఇన్కమ్ టాక్స్, జీఎస్టీ బులియన్ మర్చంట్ ఎగవేత.
- పసిడి వ్యాపారాలలో వినియోగంలో లేని టచ్ మిషన్లు
- బంగారం కొన్న జిఎస్టి చెల్లించేదే లేదు
- యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారస్తులు
- ముడుపులు ఆశపడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు
- హోల్ సేల్ ధరల్లో బంగారు కొనుగోలు..
- పట్టుబడ్డకు బంగారానికి గోప్యంగా దాస్తున్న వ్యాపారులు
- 2,3 సంవత్సరాలుగా దందా



**వనపర్తి,విశాలభారతి:**

జిల్లా వ్యాప్తంగా అక్రమ బంగారు జీరో దందా జోరుగా సాగుతుంది. కొనుగోలు చేసిన వినియోగదారులకు తెల్ల కాగితంపై బిల్లుకు సంబంధించి చెల్లిస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్ను, ఇన్కమ్ టాక్స్, జీఎస్టీ వంటి సర్వీసులకు ఎగ్గొట్టేందుకు తెర లేపారు. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి కోట్లల్లో నష్టం వాటిల్లుతుంది దీనికి ప్రధాన కారణం..బులియేట్ మర్చంట్ నిర్వాహకులు మాత్రం చాలా సరదాగా సాఫీగా అధికారులు అడ్డం పెట్టుకొని ఆడింది ఆట పాడింది పాట అన్నట్టుగా వ్యవహరిస్తున్న తీరును అమాయక ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. ఈ తతంగం రెండు మూడు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది. ఈ ఇల్లీగల్ జీరో దందా వల్ల ఎవరికి లాభం..? ఎవరికి నష్టం? పూర్తిగా నష్ట పోతుంది సామాన్య ప్రజలు పూర్తిగా నష్టపోతుంది కొనుగోలు కొచ్చే సామాన్య ప్రజలు పూర్తిగా నష్టపోతున్నారు. అదేవిధంగా ఇన్కమ్ ట్యాక్స్, జిఎస్టి ఎగవేతతో కొన్ని కోట్లల్లో ప్రభుత్వానికి భారీ గండి పడుతుంది. ప్రభుత్వాదాన్ని గండి కొట్టడంలో అధికారుల పాత్ర ఎంత..! శాఖ నిబంధనలు పాటించడంలో అధికారులు విఫలమయ్యారు. అధికారులు లంచాలు దండుకొని చేతులు దులిపేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దశబ్ద కాలంగా బులియట్ మర్చంట్ నిర్వాహకులు జీరో దొందపై ఏనాడు అధికారులు దాడి చేసిన సంఘటనలు లేవు.... యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం అధికారులు చేస్తున్న తప్పిదల వల్ల సంపన్నులకు లాభం అవుతుంది కానీ.. సామాన్య ప్రజలకు తీరని నష్టం వాటిల్తుంది.

**మీరు కొన్న బంగారం**

**నాణ్యతదని మీకు తెలుసా.....?**

కాయ కష్టం చేసే ప్రతి నిరుపేదల నుంచి ధనవంతుల వరకు నాలుగు పైసలు మెలిగితే కొంత బంగారు కొనుగోలు చేయాలనుకుంటారు. అయితే అందులో నాణ్యత పరిమాణాలు అన్నదానిపై ఎవరికి తెలియదు..! అందులో ఎన్ని మిశ్రమాలు ఎంత ఉంటాయి అనే తేడాలు చాలామందికి తెలియదు. పసిడి నాణ్యతలను నిర్ధారించే టాంచ్ మిషన్లో దుకాణంలో చాలా అరుదుగా కనిపిస్తుంటాయి. జిల్లావ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇలా సాగుతుందో.. అంతకుమించి పసిడి వ్యాపారం జోరుగా సాగుతోంది. 1000 మిల్లీగ్రాములకు 1 గ్రామ్, 10 గ్రాములకు ఒక తులం సాధారణంగా పరిజ్ఞానంతో దందా సాగుతోంది. ఇదే వర్తకులకు కలిసొచ్చే వ్యాపారం. ఓ వ్యాపారి ఆభరణాన్ని విక్రయించేటప్పుడు 24 క్యారెట్ల బంగారం లెక్క వేస్తాడు . ఒకవేళ అదే ఆభరణాన్ని ఆయనకే తిరిగి కొనుగోలు చేస్తే తరుగు పేరిట ధర తగ్గించి తీసుకుంటాడు. తరువు తగ్గించడం మన ముందు తీయడు తరుగుదల ఎలా తీస్తారు..? తరుగులో ఉన్న కిటుకు అసలు బయటపెట్టారు చాలామందికి తెలియని నిజం.

**పలుమార్లు అక్రమ బంగారు పట్టివేత....!**

ఉమ్మడి జిల్లాలోని వనపర్తి పసిడికి చాలా పేరుందండోయ్.. కొన్ని ఏళ్లకాలంగా పసిడి అక్రమ మార్గంగా విక్రయించడంతో ప్రజలను బురిడీ కొట్టించడంలో ఎత్తుకు పైఎత్తులు వేయడం జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి. అక్రమ బంగారు పట్టివేత లో జిల్లా నాయకులనుంచి రాష్ట్రస్థాయి నాయకులతో మందనాలు చేసి పైరవీకారులతో బంగారానికి సంబంధించిన కొన్ని విషయాలను గోప్యంగా పెడతారు. జిల్లా కేంద్రంలో దాదాపు 200 పైచిలుకు బులియట్ మర్చంట్ నిర్వాహకులు కొని షాపుల్లో కనిపించని నాణ్యత గా లేకుండానే విక్రయిస్తుంటారు.

**నిబంధనలకు బేఖాతర్..**

జిల్లాలోనే పసిడి జీరో దందా నడుస్తున్నప్పటికీ అధికారులు కనుసైకిల్లో నడుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. తూనికల కొలతల శాఖ అధికారులు ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుచేతనే బులియన్ మర్చంట్ లో జరుగుతున్న పసిడి విక్రయాలపై పర్యవేక్షణ కొరబడిందని చెప్పాలి. ఇల్లీగల్ గా జీరో దందా చేస్తున్న కూడా నోరు మెదపకపోవడం, సామాన్య ప్రజలు కొనుగోలు చేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి పట్టవు. సామాన్య ప్రజల గురించి ఈ కాలంలో పట్టించుకునే నాథుడే కరువయ్యారని గుసగుసలు వినిపిస్తున్నాయి. భారీ ఎత్తున జిఎస్టి లేకుండానే ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న అధికారులకు కనిపించడం లేకపోవడం పలు అనుమానాలకు తావునిస్తోంది. మరిన్ని కథనాలతో విశాల భారతి మీ ముందుకు....!

# అసద్ అన్వర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**హైదరాబాద్, విశాలభారతి:**

టీఎన్జీయూస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ సయ్యద్ మజీదుల్లా హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో సుమారు 600 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ వేదాలలో మరియు ఖురాన్ షరీఫ్ గ్రంథాలలో అన్నదాన కార్యక్రమానికి చాలా ఆదరణ ఉంటుందని సంబోధించారు. తల్లిదండ్రుల పేరు మీద, దూర ప్రాంతాల నుంచి హైదరాబాదులోని క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స కొరకు వస్తున్న రోగుల సహాయాలకు అన్నదాన చేయడంతో జీవితం ధన్యమైందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కె. ఆర్.రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్, వైదిక్ శాస్రా, బొలిగిద్ద శంకర్, శ్రీధర్ నాయుడు, ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, మొహమ్మద్ ముస్తఫా షరీఫ్ ,హబీబ్ చావూస్, ఆసుపత్రి యూనిట్ సభ్యులు చంద్రశేఖర్, జూనియర్ శివ, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని మరియు రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# మూడోసారి ప్రధాని మోడీ కావాలి

## తమిళనాడు బిజెపి చీఫ్ అన్నమలై




**విశాలభారతి,కంటోన్మెంట్.**

ప్రపంచ దేశాలతో భారతదేశం పోటీపడి అభివృద్ధి లో ముందుకు సాగాలంటే భారతీయ జనతా పార్టీ గెలుపు అవసరమని తమిళనాడు బిజెపి చీఫ్ అన్నమలై స్పష్టం చేశారు. సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన తమిళ సమ్మేళనం కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నరేంద్ర మోడీని మరోసారి దేశానికి ప్రధానమంత్రి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. హైదరాబాదులో సెటిల్ అయిన తమిళులు బిజెపికి ఓటు వేయాలని సూచించారు. దేశ అభివృద్ధి తో పాటు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలంటే భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి వంశ తిలక్, తమిళనాడు నుండి ఎంపీగా పోటీ చేస్తున్న వినోద్, పి ఎల్ శ్రీనివాస్, రాంగోపాల్ పేట్ కార్పోరేటర్ సుచిత్ర,డివిజన్ అధ్యక్షులు అశోక్, వీర వర్ధన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మాలతి తదితరులు పాల్గొన్నారు.



# బీజేవైఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

**కల్వకుర్తి విశాల భారతి** మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డి కె అరుణకు మద్దతుగా బుధవారం బీజేవైఎం ఆధ్వర్యంలో ఊరుకొండ మండలం రేవల్లి బీజేవైఎం మండల అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ డీకేను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి పరశురాములు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బ్రహ్మాచారి, సోషల్ మీడియా కన్వీనర్ మనిష్ యాదవ్, రేవల్లి గ్రామ అధ్యక్షుడు శివనంద్, లక్ష్మణ్ , రమేష్, అర్జున్ రెడ్డి, కార్యకర్తలు బీజేవైఎం నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.



# చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి భారీ మెరిటీ తీసుకొచ్చేలా ప్రతి ఒక్కరు సైనికుడిలా పని చేసి రంజిత్ రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన కార్యకర్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కు తెలంగాణ ఉద్యమకారుల మద్దతు

- హస్తం పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడి
- ఉద్యమకారులను కేసీఆర్ వంచించారని ఆరోపణ

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా... ఎందరో అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన రాష్ట్రంలో ఉద్యమకారులను గత కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్ ఆరోపించారు. ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హామీలపై పూర్తి నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సంపూర్ణ మద్దతు ఇస్తోందని వారు ప్రకటించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధి తుర్కయంజాల్ లో టీయూఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆశయాలు, ఆకాంక్షలు, ఆశలను కాంగ్రెస్ సర్కార్ నెరవేరుస్తుందని తాము నమ్ముతున్నామని అన్నారు. టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు వెల్లడించారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి ఓటేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ కు ప్రజలు రెండు సార్లు అధికారాన్ని కట్టబెట్టినా తెలంగాణ ప్రజల, ఉద్యమకారుల ప్రయోజనాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. కేసీఆర్ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారని, ఆయన హయాంలో ఏ ఒక్క నాయకుడికి సరైన గౌరవం దక్కలేదన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఖజానాను ఖాళీ చేసి, రాష్ట్రాన్ని లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి నెట్టిందని అన్నారు. రేవంత్ నాయకత్వంలో రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు జరుగుతుందని భావిస్తున్నామన్నారు. అలాగే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారని నమ్ముతున్నామని అన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యమకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. అలాగే కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు 250గజాల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, ఉపాధ్యక్షురాలు తన్నీరు కళాపూర్ణ, తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు నక్క జంగయ్య గౌడ్, మహిళా అధ్యక్షురాలు అమనగంటి రాధ, ప్రధాన కార్యదర్శి అండెకార్ బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజులపాటు వర్షాలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

వచ్చే నాలుగు రోజులపాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అకడకడ కురిసే అవకాశాలు ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 4050 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఈ నెల 15 వరకు ఇదే విధమైన వాతావరణం నెలకొంటుందని ప్రత్యేక వాతావరణ బులెటిన్లో ప్రకటించింది. రాగల 24 గంటలకు ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, నాగర్కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు హెచ్చరించింది. మరో పది జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఇటీవల కురిసిన భారీ వర్షంతో రాష్ట్రంలో స్వల్పంగా ఉష్ణోగ్రతలు తగ్గాయి. గురువారం ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవ్వగా, మిగతా జిల్లాల్లో 40 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ప్రజలు ఎండ, ఉక్కపోత నుంచి కాస్త ఊరట పొందుతున్నారు.

# హామీలు అమలు చేయని కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పండి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు ఓటు హక్కు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని రైతుబందు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపును కాంక్షిస్తూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరులో బుధవారం రాత్రి బిఅరెస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ కూతురు ఆరోనీతో కలిసి ఆ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. క్యామ మల్లేష్ కే ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగేటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు అలవికాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ బొక్కాబోర్ల పడటం తథ్యమని అన్నారు. భువనగిరి గడ్డపై బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలనుంచి బీఆర్ ఎస్ పార్టీకి విశేష స్పందన లభిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లబోలు ప్రభువర్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. యాదయ్య, టి. బాలకృష్ణ, శ్రీరాములు, ఎం. భాష, ఎం. శ్రీశైలం, ఎ. వెంకటేష్, బి. వెంకటేష్, ఎన్. నాగరాజు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ను దత్తత తీసుకుంటా

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థితో కలిసి రోడ్ షో,పేదలకు పక్క గృహాలు నిర్మిస్తాని హామీ



**విశాలభారతి,కంటోన్మెంట్ :**

కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన రెజిమెంటల్ బజార్ లో మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి సునీతా మహేందర్రెడ్డి, కంటోన్మెంట్ అభ్యర్థి శ్రీగణేశ్ తరపున రోడ్ షో నిర్వహించారు. అనంతరం కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు. కంటోన్మెంట్ నియోజవర్గానికి రాబోయే రోజుల్లో ప్రతి ఏడాది 6 వేల ఇళ్ల చొప్పున కేటాయించి, ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అరెస్ట్ పై జైల్లో ఉన్న బిడ్డను విడిపించుకునేందుకు,తాను జైలుకు వెళ్లకుండా ఉండేందుకు బీజేపీతో కేసీఆర్ కుమ్మక్కయ్యా రని పొంగులేటి ఆరోపించారు. 10 ఏళ్ళు అధికారంలో ఉన్న కేసీఆర్ అభివృద్ధి చేయకుండా,ఇప్పుడు ప్రజలపై ప్రేమను కురిపిస్తూ, కర్రపట్టుకుని ఉద్యమిస్తానంటున్నారని మండిపడ్డారు.మరో వైపు కేంద్రం తెలంగాణకు రూ.9 లక్షల కోట్ల నిధులు తెచ్చామని కిషన్ రెడ్డి అంటున్నారు, కానీ రూ.27 లక్షల కోట్లు పన్నుల రూపంలో తెలంగాణ నుంచి తీసుకున్న, కేంద్రం బిక్షం వేసినట్లు కేవలం రూ.9 లక్షల కోట్లు ఇచ్చిందని విమర్శించారు. రాహుల్ గాంధీకి పదవి చేపట్టాలని ఆలోచన లేదన్నారు. సునీతా మహేందర్రెడ్డి ని,శ్రీగణేలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**మల్కాజిగిరి నుంచి గెలిస్తే పదవులు :**

**.సునీత మహేందర్ రెడ్డి**

మల్కాజ్గిరి పార్లమెంటు నుండి గెలిచిన నేతలు కేంద్రంలో మంత్రులయ్యారు రాష్ట్రానికి సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టారని ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తాను ఎంపీగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టుతాని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ కాగా, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంది అని వివరించారు. నిత్యం ప్రజల మధ్య ఉండి సేవలు చేసే నాయకులను ఎన్నుకొని అధికారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, శ్రీగణేశ్, సునీతా మహేం దర్రెడ్డి, డి.బి దేవేందర్, ముప్పిడి గోపాల్, బద్రీనాథ్ యాదవ్ స్థానిక నాయకులు బాబూరావు, అల్లాడి గౌరీశంకర్, నంది కంటి రవి, ఆర్ .డి. నగేష్ తదితరులు పాల్గొన్నారు..



## ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ బ్యాంక్ కి అవార్డు

**భీమదేవరపల్లి, విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ బ్యాంక్ ఉత్తమ విత్తన నాణ్యత ప్రమాణాలు పాటించే సొసైటీగా గురువారం అవార్డు సొంతం చేసుకుంది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం, లుధియా నాలోని భారత మొక్కజొన్న పరిశోధనా సంస్థలు సంయుక్తంగా బుధవారం 67వ మొక్కజొన్న పరిశోధన కేంద్రాల వార్షిక సదస్సును రాజేంద్రనగర్ లో ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే సదస్సులో భారత దేశంలోని వివిధ మొక్కజొన్న పరిశోధనా సంస్థల్లో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా భారతదేశంలో 200 రకాల హైబ్రిడ్ మొక్కజొన్న రకాలు ప్రారంభించారు. విత్తన ఉత్పత్తిలో ప్రమాణాలు పాటించి మేలైన విత్తనాలను ఉత్పత్తి చేసే రెండు సొసైటీలు అవార్డుకు ఎంపికయ్యాయి. ఇందులో మండలంలోని ముల్కనూర్ కోఆపరేటివ్ సొసైటీ ఉత్తమ విత్తన నాణ్యత ప్రమాణాలు పాటించే సొసైటీగా అవార్డు సొంతం చేసుకుంది. ఐఐఎంఆర్ డైరెక్టర్ హెచ్ ఎస్ డా.జాట్ గురువారం సొసైటీ వ్యవసాయ అధికారి స్వామి రావు, ఆదర్శ రైతులు జిమ్మల భీమ్ రెడ్డి,రాజయ్య లను సన్మానించి అవార్డు అందుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డా. డీకే శర్మ,డి డి జి క్రాఫ్ సైన్స్ డా.రమేష్ కుమార్ నోడల్ అధికారులు,సంఘ సహాయక వ్యవసాయ అధికారి ముప్పు సాయికిరణ్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమిలేదు

- కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు

**కోదాడ, విశాలభారతి:** గత పదేళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న భాజపా, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసిందేమీ లేదని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. గురువారం నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని 3, 18 వార్డుల్లో కౌన్సిలర్లు, మిత్రపక్షాల నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే మురిగి పోతుందని అన్నారు. బిజెపి పార్టీ కులాల మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, ముత్తవరపు పాండురంగారావు, ఎర్నేని బాబు, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కౌన్సిలర్లు సామినేని నరేష్, కర్రి శివ, సుబ్బారావు, సిపిఐ నాయకులు బొల్లు ప్రసాద్, నెమ్మది దేవమణి, అనురాధ, జగన్నాథ రెడ్డి, కంబాల రంగా, కంబాల ప్రసాద్, కల్పన, శ్రీనివాస్, కత్తి సుధా రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

- అనంతగిరి మండలంలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్

**కోదాడ, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరిగిపోతుంది వలసల పర్వం విస్తృతంగా కొనసాగుతోంది. చివరి దశకు చేరుతున్న బిఆర్ఎస్ పార్టీ ఆ క్రమంలోని నడిగూడెం, అనంతగిరి మండలంలోని ప్రధాన నాయకులు గురువారం రాత్రి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతగిరి మండలంలో టిఆర్ఎస్ పార్టీని ముందంజలో నడిపినటువంటి మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో నాయకులకు సరైన స్థానం కల్పించకపోవడంతో నాయకుల్లో సమన్వయం లేకపోవడంతో నిరాశ చెంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ సైనికుల వలె పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని ఎవరికీ నిరాశ భావం కలిగించవని తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి అధిక మెజార్టీ సాధించాలని పిలుపునిచ్చారు.



## ఆశీష్ కుమార్ విడుదల చేసిన త్రైమాసిక కోఆపరేటివ్ డైజెస్ట్ జర్నల్

**చిగురుమామిడి,విశాల భారతి:** ఈ జర్నల్ ని నేషనల్ కౌన్సిల్ ఫర్ కోఆపరేటివ్ ట్రైనింగ్, కోపరేటివ్ డెవలప్మెంట్ బోర్డ్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వారు సంయుక్తంగా రూపొందించడం జరిగినదని డాక్టర్ శ్రీనివాస్ వెల్లడించినారు. ఈ సందర్భంగా మోహన్ కుమార్ మిశ్రా,ఎన్సిసిటీ సెక్రటరీ ఐసిఎంఏ ప్రతినిధి మాట్లాడుతూ సహకార రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక విధానాలకు అనుగుణంగా పని చేయడం, మద్దతు ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా సహకారంగానికి సంబంధించిన నాణ్యమైన ప్రచురణలు, సామర్థ్యం పెంపుదలపై వివిధ ప్రోగ్రాములు, క్రియాశీలక పరిశోధనలు, కన్సల్టెన్సీ వంటి అంశాలకు, కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సూచనలు మేరకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కేంద్ర కార్యదర్శికి వివరించడం జరిగిందన్నారు. మోహన్ కుమార్ మిశ్రా, సెక్రటరీ ఎన్సిసిటీ ని, ఐ సి ఎం ఎ ఐ ప్రతినిధులను కేంద్ర కార్యదర్శి అభినందించారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- దశలవారీగా ఆరు గ్యారంటీల అమలు
- కిరణ్ ను గెలిపిస్తే జోడెడ్లలా పనిచేస్తాం
- రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** కాంగ్రెస్ మాట మీద నిలబడే పార్టీ అని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రంలో భారీ రోడ్డు షో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో మల్ రెడ్డి రంగారెడ్డి, పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కు ఎనలేని ఆదరణ లభిస్తోందని అన్నారు. ఇక్కడ అధిక సీట్లు గెలిచి రాహుల్ గాంధీకి గిఫ్ట్ ఇస్తామని అన్నారు. భువనగిరిలో కిరణ్ గెలుపు ఖాయమని, తామిద్దరం జోడెద్దుల్లా పనిచేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని అన్నారు. నిరుపేదలకు ఇల్లు కట్టించే బాధ్యత తీసుకుంటామని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా కచ్చితంగా నెరవేరుస్తామని తెలిపారు.రూ.500 కోట్లతో తుర్కయంజాల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని అన్నారు. పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన కేసీఆర్ సిగ్గు లేకుండా మళ్లీ ఓట్లు అడుగుతున్నారని మండి పడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే అవేమీ పట్టించుకోకుండా రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో కేసీఆర్ కి కమీషన్లపై ఉన్న చిత్తశుద్ధి ప్రజాపాలన మీద లేదని మండిపడ్డారు. ప్రాజెక్టులు, ధరణి పేరుతో పేద ప్రజలను దోపిడీ చేశారని ఆరోపించారు. నియంత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, కేంద్రంలోనూ మోదీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి విజయం సాధించి, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు 15లోగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, కాకుమాను సునీల్, మర్రి మహేందర్ రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, పుల్లగుర్రం కీర్తనా విజయానంద్ రెడ్డి, గుండా భాగ్యమ్మ ధన్ రాజ్, నారని కవిత శేఖర్ గౌడ్, నాయకులు నోముల కృష్ణగౌడ్, కొంతం వెంకట్ రెడ్డి (జానీ), సామ భీంరెడ్డి, కొల్లూరు నిరంజన్ రెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ సైదయ్య బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహబూబాద్ గడ్డమీద మళ్లీ గులాబి జెండా ఎగరాలి

- మోసపురమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది
- రెండు లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదు
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

**మరిపెడ, విశాలభారతి:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో మహబూబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే పాల్గొని మహబూబాబాద్ గడ్డమీద మళ్లీ జండా జండా ఎగరాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ మలోత్ కవిత తరపున గురువారం ఆయన మండలంలోని ఉల్లేపల్లి ,లచ్చి తండ , నునావత్ తండ, బీచ్ రాజ్ పల్లి, జరుపుల తండా, గుర్రపు తండా, తదితర గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. గ్రామాలలో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అదికారంలోకి వచ్చిందనీ. రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ఆరు నెలల్లో ముచ్చటగా మిగిలిపోయాయని. మూడు నెలల కాలంలోనే అధికార పార్టీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తానన్న హామీలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తుంగలో తొక్కారని ఆరోపించారు. మేము అధికారంలోకి వస్తే (రైతు బంధు) రైతు భరోసా పథకం కింద ఎగరానికి 15వేల రూపాయలు ఇస్తామని చెప్పినా ముఖ్యమంత్రి ఈరోజు వరకు రైతుబంధు వేయకుండా రైతులను మోసం చేశారని వ్యాఖ్యానించారు. మళ్లీ అలాంటి వాళ్ళ మోసపూరితమైన మాటలు నమ్మి మీరు మోసపోవద్దని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ మాజీ గ్రంథాలయ జిల్లా చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు నాయక్, జడ్పిటిసి శారద రవీందర్ నాయక్, మాజీ ఒడిసి చైర్మన్ మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామడుగు అచ్యుతరావు, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న నాయక్,మాజీ సర్పంచ్ ధర ఆనంద్, గట్టికొప్పుల శ్రీనివాస రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు సూరయ్య, తదితరులు మహిళలు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## మతతత్వ విద్వేష రాజకీయాలను అంతం చేద్దాం

**వనపర్తి విశాల భారతి :** లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం.. సీపీఐ నాయకులు అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి అని సీపీఐ నాయకులు ప్రశ్నించారు. రాజనగరంలో గురువారం కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు డాక్టర్ మల్లు రవి గారి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాలకృష్ణ జె రమేష్ లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరలు విపరీతంగా 400% పెరిగాయని ధరలను అదుపు చేయడంలో బిజెపి సర్కార్ పూర్తిగా విఫలమైందని వారు తెలిపారు. మతతత్వ విద్వేష రాజకీయాలను అంతం చేసి లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సినటువంటి బాధ్యత ప్రజలపై ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు దారాదత్తంగా అప్పజెప్తున్నారని ఎల్ఐసి లాంటి ఆదాయపరమైనటువంటి ఇన్సూరెన్స్ కంపెనీలను కూడా ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాజనగరం కార్యదర్శి కృష్ణయ్య, సిపిఐ నాయకులు చిన్న కురుమయ్య, చిలుక కృష్ణయ్య, సాగర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన బీఎస్పీ నాయకులు

**దంతాలపల్లి, విశాలభారతి:** పార్లమెంట్ బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి కోనేటి సుజాత రాములు గారి గెలుపు కొరకు బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి పార్వతీ రమేష్ నాయక్ ఆదేశాల మేరకు దంతాలపల్లి మండలంలోని ఉన్న గ్రామాలలో బిఎస్పీ అభ్యర్థి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. డోర్నకల్ నియోజక వర్గ కన్వీనర్ దర్శణాల మమత, జినక సువార్త ఆధ్వర్యం లో మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి,ఉపాధ్యక్షుడు బాసు నాయక్,డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజేష్ నాయక్ భూక్యా, గుగులోత్ రాందాస్ నాయక్, జటోత్ రమేష్ నాయక్, గుగులోత్ ప్రవీణ్ నాయక్, బానోత్ హరీష్ నాయక్,జాటోత్ రాజ్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.



## బీజేపీ సమావేశానికి రాజస్థాన్ ఎంపీ అభ్యర్థి

**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో గురువారం బీజేపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ ముఖ్య సమావేశానికి పార్లమెంట్ అభ్యర్థి దామోదర్ అగర్వాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిరికొండ మండలములో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చాలా చురుకుగా వున్నారని, తెలంగాణలో బీజేపీ గాలి నడుస్తుందని, మనందరం కలిసి కట్టుగా మోదీ కోసం పని చేద్దామని, 13 తారీకు సోమవారం జరగబోయే ఎలక్షన్ లో బీజేపీకి ఓటు వేసి అరవింద్ ను గెలిపించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. తను రాజస్థాన్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసానని, తనకు ఐదు లక్షల మెజారిటీ వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల అధ్యక్షులు, గ్రామా శాఖలా అధ్యక్షులు కిసాన్ కేత్ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, మండల, గ్రామ బీజేపీ కార్యకర్తలు పాలుగోన్నారు.

## ప్రసవాలపై ఆశా కార్యకర్తలకు అవగాహన



**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏఎన్ సీ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెగ్నెన్సీ కేసుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 102 ఆంబులెన్స్ ని ఉపయోగించుకోవాలని అత్యవసరమైతే 108 అంబులెన్స్ ని ఉపయోగించుకోవాలని అవగాహన కల్పించారు. వడదెబ్బకు గురైన వారికోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండల ప్రజలు అత్యవసర వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రాజేశ్వర్ రెడ్డి హెచ్ వి ఎస్ రాజయ్య రత్నభారతి లక్ష్మణ్ మెడికల్ టెక్నీషియన్ శ్రీధర్ పవన్ పాల్గొన్నారు.



## బిజెపిలో చేరిన ముదిరాజ్ యూత్ సభ్యులు

**ధర్పల్లి విశాల భారతి,:** ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ధర్పల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ యూత్ సభ్యులు 20 మంది వరకు చేరిక అయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి, కర్క గంగారెడ్డి, శ్రీనివాస్,జీర్ర మహిపాల్ యాదవ్, రాజశేఖర్, గణేష్, నరేష్, బాలు ,కిషన్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలు ఐక్యమతంగా ఉండాలి



**బాల్కొండ,విశాలభారతి** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని ఐదోవ వార్డులో కౌన్సిలర్ బోదిరె నర్సయ్య ఆధ్వర్యంలో మున్నూర్ కాపుల ఐక్యత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ బిసిలు ఐక్యమతంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. మన కుల బందవుడైన బాజిరెడ్డి గోవర్ధన్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని అందరూ కలిసి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సినియర్ నాయకుడు కన్నె సురేందర్,జిల్లా మున్నూరు కాపు సంఘం సభ్యులు లక్ష్మీనారాయణ,రమేష్,రాజారెడ్డి,గంగయ్య,బద్రి, గల్లి వాసులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల వద్ద ప్రచారం

- బిజెపి కార్యకర్తలు



**ఇందల్వాయి విశాల భారతి** ఇందల్వాయి మండలంలోని తీర్మాన్ పల్లి గ్రామంలో గురువారం ఉదయం ఉపాధి హామీ కూలీల వద్దకు బిజెపి కార్యవర్గ సమావేశం టీం ప్రచార కమిటీ మొత్తం వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి పనులు వారికి వివరించి మరి ముచ్చటగా మూడోసారి ఆయనను ప్రధానమంత్రి చేయాలంటే ముందుగా మీరందరూ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కి ఓటు వేసి ఆయనను పెద్ద మెజార్టీతో గెలిపించుకోవాలని వారు కోరారు. వెంటనే కూలీలలో కొందరు మన భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టడం మన భారతీయులందరం చేసుకున్నటువంటి పుణ్యఫలం తప్పకుండా ఆయనకు కూలీలందరూ ఓటు వేస్తారని ఆయనను మూడోసారిగా ప్రధానమంత్రి చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేపీ. రెడ్డి, మటంల శేఖర్ ,కుంట మోహన్ రెడ్డి, పోచంపల్లి మహేష్, గొల్ల ప్రసాద్, మేకల ప్రశాంత్, అన్నారం ప్రవీణ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్

శుక్రవారం,
10.05.2024
హైదరాబాద్

## ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు పకడ్బందీగా విధులు నిర్వహించండి

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్



**వనపర్తి విశాల భారతి :** మే13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించడానికి ఇప్పటి నుండి 24/7 నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి ఎన్ఫోర్స్మెంట్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ.డి.ఒ.సి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజుకు ముందు 72 గంటల వ్యవధిలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పాటించాల్సిన నియమాలు, పూర్తిస్థాయి నిఘా పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఓటర్లకు ప్రలోభాలు పెట్టడం, ఓటర్లకు డబ్బులు, బహుమతులు, విందులు, మందు పంచే ప్రయత్నాలు జరగవచ్చని దీనిని అరికట్టేందుకు, బాధ్యులను పట్టుకునేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. లిక్కర్ షాపు యజమానులు ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కేసులు పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మెంచు నగేష్, డి.ఎస్పీ వెంకటేశ్వర రావు, ఆర్డీఓ పద్మావతి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ ను గెలిపించాలి

- అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలాంటివి
- ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం



**కురవి విశాలభారతి:** మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చితి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం మండలంలోని బంచరాయి తండ బంగారి గూడెం గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ ఉపేందర్ నాయక్ మాట్లాడుతూ... అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలాంటివి అని తెలిపారు. ఇప్పుడే పుట్టిన పాపాయి నడవగలుగుతుందా, మాట్లాడగలుగుతుందా పాపాయి లాంటిదే కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి గత ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టిపోయిందని వాటికి వడ్డీలు కట్టడం సరిపోతుందని లోటు బడ్జెట్లో రాష్ట్రం ఉన్న కూడా నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ఆగస్టు నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ పార్లమెంట్ ఎన్నికలు అయిపోగానే ఇందిరమ్మ ఇల్లు మహిళలకు 2500 ఇస్తుందన్నారు. భారీ మెజారిటీతో నన్ను గెలిపించి నట్లే ఇంతకన్నా ఎక్కువ భారీ మెజారిటీ తో పాత కొత్త నాయకులు కలిసి పనిచేసే బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయా గ్రామ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి వెంకటరెడ్డి, బండి వెంకటరెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వాంకుడోత్ శ్యామ్ నాయక్ , యువత అధ్యక్షులు లూనావత్ కృష్ణ నాయక్, మాజీ సర్పంచ్ పున్నం, మాజీ ఉపసర్పంచ్ పుల్యి, కాంగ్రెస్ నాయకులు లూనార్ కృష్ణ, లూనావత్ సేట్యి, వీరన్న, భాస్కర్, విజ్జు, బాదావత్ సేట్యి, కిషన్, బంచరాయితండ గ్రామ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

- ఎన్నో నెలలుగా లీకై రోడ్డు మీద పారుతున్న నీరు
- ఇకనైనా పట్టించుకోవాలి అని గ్రామస్తుల ఆవేదన



**మరిపెడ, విశాలభారతి:** ఎలమంచి తండా గ్రామపంచాయతీలో గత రెండు మూడు నెలల నుంచి మిషన్ భగీరథ పైపు లీకై వాటర్ మెయిన్ రోడ్డు మీదకు పోతూన్నాయి. అక్కడ కొంత బురదగా ఏర్పడడంతో ఆ నీరు తాగడానికి గ్రామస్థులు ఇష్టపడడం లేదు. మిషన్ భగీరథ అధికారులు గానీ, గ్రామ కార్యదర్శి కానీ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు...

- కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

**వనపర్తి విశాల భారతి:** చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని , లక్ష్యం ఎంచుకొని చదివితే భవిష్యత్తు ఉంటుందని ఏఐసిపి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభను ఘనపరిచిన విద్యార్థులను శాలువా కప్పి, బొకేతో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి పాసైన విద్యార్థులు భవిష్యత్తులో మొదటి అడుగుగా భావించి చెడు వ్యసనాలకు పోకుండా, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ... వనపర్తి చదువులో ముందుందని, గతంలో ఉన్న చదువులకు, ప్రస్తుతం ఉన్న చదువులకు చాలా మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. అనుకున్న లక్షలను ఛేదించి భవిష్యత్తులో ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిరణ్ కుమార్, కృష్ణ, ఎండి బాబా, నందిమల్ల యాదయ్య, మైనార్టీ నాయకులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం

- మండే ఎండలను సైతం లెక్కచేయకుండా దామన్న ప్రచారం
- ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**సూర్యాపేట, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీలు, కార్నర్ మీటింగ్ లు పార్టీ క్యాడర్ లో ఉత్సాహం నింపుతున్నాయి. సూర్యాపేట పట్టణంలోని ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా రాంరెడ్డి దామోదర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో ప్రతి రోజు ప్రచారం నిర్వహిస్తూ వుండడంతో క్యాడర్ జోష్ లో వున్నారు. గత పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో పేదలకు ఇళ్ల నిర్మాణం చేయలేదు.పెన్షన్ లు, రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల తరువాత సూర్యాపేట నియోజకవర్గం పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని ఎఐసిసి సభ్యులు సర్వోత్తమ రెడ్డి అన్నారు. గురువారం నాడు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు కాశింపేట, 5 వ వార్డు దురాజ్ పల్లి, 18 వ వార్డు శాంతి నగర్, 20 వ వార్డు జమ్మిగడ్డ, 21 వ వార్డు కొత్తగూడెం బజారు, 38 వ వార్డు బొడ్రాయి బజారులో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇంటర్,డిగ్రీ మరియు ఉన్నత విద్యలో గోల్డ్ మెడల్ సాధించి, ఒక ప్రముఖ కార్పొరేట్ కంపెనీ సిఇవోగా పనిచేసిన తాను సూర్యాపేట నియోజకవర్గం ప్రజలకు సేవలు అందించడానికి రాజకీయాలలోకి వచ్చానని తెలిపారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్వల్ప ఓట్లతో ఓడిపోయారని, డబ్బులు ఖర్చు చేయకుండా 70 వేల ఓట్లు సాధించారని, ఆయనది ప్రజా విజయమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో మాజి మంత్రి జగదీష్ రెడ్డి విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసి గెలిచారని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం ప్రజలకు 24 గంటలు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి తమ కార్యాలయం ఎల్లప్పుడూ తెరిచే వుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు, రైతులకు, వ్యాపారులకు అండగా వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, జ్ఞాన సుందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి, కౌన్సిలర్ లు జాటోతు మకట్ లాల్, మాలోతు కమలా చంద్రు నాయక్, పోలగాని కవిత బాలు గౌడ్, గండూరి రాధిక రమేష్, అనంతుల యాదగిరి, నాయకులు చెంచల శ్రీనివాస్, రెబల్ శ్రీనివాస్, కొండపల్లి దిలీప్ రెడ్డి, సిరివెళ్ల శభరినాధ్, అబ్దుల్ రహీం, సునీల్ రెడ్డి, గాజుల రాంబాయమ్మ, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## విద్యాబోధనలో గుణాత్మక మార్పులు తెచ్చాం

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట, విశాలభారతి:** విద్యతోనే ప్రగతని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యానందించి జిల్లాలో మంచి ఫలితాలు సాధించామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో 10/10 జి.పి.ఏ సాధించిన ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదిలో ప్రత్యేక తరగతులు చేపట్టి నాణ్యమైన విద్యానందించామని, పది పరీక్షలు పకడ్బందీగా చేపట్టామని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత పొందాలన్నదే లక్ష్యం కాగా ఆదిశగా ముందస్తు ప్రణాళికతో విద్యాబోధనలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని ముఖ్యంగా మండల స్థాయి కమిటీలు, జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులను నియమించి అన్ని పాఠశాలల్లో విద్యాబోధన విధానాన్ని మరింత మెరుగు పరిచామని అన్నారు. జిల్లాలో అన్ని పాఠశాలలు, వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, పది ఉత్తీర్ణత విద్యార్థులు తొలి మెట్టు గా గుర్తు పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలో 354 మంది విద్యార్థులు 10 /10 జి.పి.ఏ సాధించడం అంటే సాధారణ విషయం కాదని ప్రభుత్వ పాఠశాలలో మున్ముందు ఇదే తరహాలో ఉత్తీర్ణత శాతం సాధించాలంటే ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా 6 వ స్థానాల్లో నిలిచిందని మున్ముందు రోజుల్లో మొదటి స్థానంలో నిలిచేలా విద్యార్థులకు గుణాత్మక విద్యానందించాలని సూచించారు. జిల్లాలో విద్యార్థులకు మెరుగైన విద్య కోసం 480 కేంద్రాల్లో ఇన్స్పెక్షన్ చేయించాలని విద్యార్థులు మొదటి, రెండో స్థానాలకు చేరుకున్నారని వివరించారు. నేను కూడా గ్రామీణ ప్రాంతం రైతు కుటుంబం నుండి రావడం జరిగిందని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విద్యాబోధన జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సూర్యాపేట డివిజన్ పరిధిలో మంచి మార్కులు సాధించిన 193 మంది విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో మెమోంటో, శాలువలతో ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన విద్యాశాఖ అధికారి అశోక్ కు ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ. డి. శైలజా, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు మేలు

- యూత్ కాంగ్రెస్ తాలుకా అధ్యక్షులు అనిల్ గౌడ్

**కల్వకుర్తి విశాల భారతి** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని పేద ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు అనిల్ గౌడ్ తెలిపారు. కల్వకుర్తి మండలం వెంకటాపూర్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గడపగడప కు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 500 గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు పథకాలు అమలు కాలేకపోయాయని వాటిని ఎలక్షన్లు అయిపోయిన వెంటనే జిల్లాలో అమలవుతుందని కూలీలకు తెలిపారు. అలాగే ఆగస్టు 15 న రూ.2 లక్షల లోపు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. తప్పకుండా అందరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటేసి అభ్యర్థి మల్లు రవి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబు ఇస్తారి, రాజ వర్ధన్ రెడ్డి, సంతోష్ కుమార్, ఐలేన్, అజయ్, కురుమూర్తి, శేఖర్, శంకర్, మల్లేష్, రాము, వెంకటయ్య, నాగరాజు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీపీ సునీత వెంకటేష్
- పిట్టంపల్లి, వెలిమినేడులో బిఆర్ఎస్ ప్రచారం

**చిట్యాల, విశాలభారతి:** బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ అన్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాలతో చిట్యాల మండలం పిట్టంపల్లి, వెలిమినేడు గ్రామాలలో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అసంబద్ధ హామీలతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం లో తెలంగాణ అభివృద్ధి చెందిందని అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రి గా బడుగు బహీనవర్గాల అభివృద్ధికోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మరెలా అభివృద్ధి చేశారని అన్నారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించి పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కి ఈ విజయాన్ని బహుమతిగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల ఐలయ్య, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ వీసం బాబు గ్రామ శాఖ అధ్యక్షుడు సామిడి మహేందర్ రెడ్డి ఆరూరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ లో చేరిన ప్రముఖ వైద్యులు

**సూర్యాపేట, విశాలభారతి:** పట్టణంలోని ప్రముఖ వైద్యులు వూర రామ్మూర్తి యాదవ్ దంపతులు గురువారం నాడు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పటేల్ రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, గాయం కరుణాకర్ రెడ్డి, బొల్లెద్దు వినయ్ లు పార్టీలో చేరగా వారికి పటేల్ రమేష్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ సామాజిక సమస్యల మీద పోరాడే వ్యక్తని,పేదలకు సహాయం చేయాలనే మంచి మనసున్న వైద్యులని అన్నారు. గతంలోనే అసెంబ్లి ఎన్నికలకు ముందు సిఎం రేవంత్ రెడ్డిని కలిసి పార్టీలో చేరడానికి డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఆయన సతీమణి మాజి కౌన్సిలర్ గాయత్రి నిర్ణయం తీసుకున్నారని, కాని కొన్ని వత్తిడుల వలన వారు పార్టీలో చేరలేదని అన్నారు. అవినీతి లేని నాయకుల వలన సమాజం అభివృద్ధి చెందుతుందని, తాను ముప్పై ఏళ్ల నుండి నిజాయితీగా , నిస్వార్ధంతో ప్రజలకు సేవ చేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా 100 మంది బిఆర్ ఎస్, బిజెపి లకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు వెలుగు వెంకన్న, షఫి, నామా అరుణ, ఎడ్ల గంగా భవాని, నాయకులు గట్టు శ్రీనివాస్,జ్యోతి కరుణాకర్, వల్దాస్ దేవేందర్, లింగా నాయక్, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్, సాజిద్, ముదిరెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోళ్ల షెడ్డులో వ్యవసాయ డిగ్రీ కళాశాల

- బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉంటే చిన్న చూపా

**వనపర్తి విశాల భారతి:** బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అంటే చిన్న చూపుగా భావించి, కోళ్ల షెడ్డులో వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల నిర్వహిస్తుండడం అందరిని కలచివేస్తుందని అఖిలపక్షం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి మండలం పెద్దగూడెం సమీపంలో డబల్ బెడ్ రూమ్ పక్కనే ఉన్న కోళ్ల షెడ్డులో వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను కొనసాగించడం చూసి వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అవసరానికి పడిలేని ఆఫీసులకు పెద్ద పెద్ద బిల్డింగ్ లు కేటాయించి, చదువుకునే బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం కోళ్ల షెడ్లు ఏర్పాటు చేయడం చాలా బాధాకరమని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుల మేరకు కళాశాల సందర్శించడం జరిగిందని, గత ప్రభుత్వాలయంలో వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించిన నిర్మాణం చేపట్టాలని నిధులు మంజూరు చేయడం జరిగిందని, ప్రభుత్వం మారడంతో వచ్చిన నిధులు నిధులు వెనక్కి వెళ్ళాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ప్రత్యేక శాశ్వత భవనం ఏర్పాట చేయాలని వారు డిమాండ్ చేశారు. కళాశాలను సందర్శించిన వాళ్లలో సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, రమేష్, గంధం నాగరాజు, కొత్త గొల్ల శంకర్, శివకుమార్, విష్ణు, చంద్రశేఖర్, చిన్న కురుమయ్య, జయంతి, తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం

- మున్సిపల్ చైర్మన్



**చిట్యాల, విశాలభారతి:** భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో బాగంగా మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రంలో అమలు అవుతున్న 6 గ్యారెంటీల గురించి వివరిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా ఇంకా పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రజలు హస్తం గుర్తుకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిట్టా చంద్రకాంత్, శుకూర్ నెలపట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యమకారులకి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

**కోదాడ, విశాలభారతి**: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అనేక పోరాటాల్లో పాల్గొన్న తొలి, మలి దశ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు రాయపూడి స్వరాజ్యలక్ష్మిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి ఆమె మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు నాటి పాలకులు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని ఆమె అన్నారు .ఉద్యమంలో సర్వం కోల్పోయిన అనేక మంది ఉద్యమకారులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకోకుండా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పార్టీ పదవులను కట్టబెట్టిందని ఆమె తెలిపారు. అనేక ఉద్యమాలు, ఎందరో ఆత్మబలిదానాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అందుకు కారకులైన ఉద్యమాలకు వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తగిన న్యాయం చేస్తుందని అన్నారు.



## ఉపాధ్యాయులు కాంగ్రెస్ గెలుపుకు సహకరించాలి

- **చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**

**చౌటుప్పల్, విశాలభారతి:** మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ గారితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎన్నికల్లో పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలి అన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రభుత్వానికి సహకరిస్తూ తమ సమస్యలను పరీక్షించుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున ఉపాధ్యాయులందరూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉపాధ్యాయులందరూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని తెలిపారు.

## పాలమూరు గడ్డపై కమల వికాసం ఖాయం

- **డీకే అరుణ భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం**
- **బిజెపి రాష్ట్ర నాయకులు ఎం జె ఆర్**



**కల్వకుర్తి విశాల భారతి**పార్లమెంటు ఎన్నికల్లో పాలమూరు గడ్డపై కాషాయం జెండా ఎగరేస్తామని పాలమూరులో నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచే కరువు కాటకాలు రాష్ట్రాన్ని చుట్టుముట్టాయని, పార్లమెంట్లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజలు మళ్ళీ తప్పు చేయొద్దని జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన ఇంటిట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి బిజెపికి ఓటు వేస్తామని చెబుతున్నారని, గ్రామ గ్రామాన బిజెపిలో ఇతర పార్టీల నుంచి భారీ చేరికలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్ప పహాడ్ గ్రామంలో బిజెపి ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో సమావేశమై వారితో మాట్లాడారు. రాబోయే కాలంలో మోడీ విజన్ తో ఎన్నో మంచి పథకాలను, కార్యక్రమాలను మనకోసం ప్రవేశపెట్టబోతున్నారని మనమందరం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఎం జె ఆర్ పిలుపునిచ్చారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు నాయకులకు ఆయన సూచించారు. ప్రజల్లో మార్పు మొదలైందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ చెప్పే కల్లబొల్లి మాటలు వినే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు ఎంజెఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వృద్ధుడు మృతి



**భీమదేవరపల్లి విశాల భారతి** ద్విచక్ర వాహనాన్ని లారీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని హుస్నాబాద్ రహదారిపై బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల మేరకు గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మీరే బుచ్చయ్య 53 తన వ్యవసాయ భావి వద్ద పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో హుస్నాబాద్ వైపు వెళుతున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలో మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. ముత్యాల ప్రభాకర్ రెడ్డి వెంబడి అతని అనుచరులు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సుర్వి నరసింహా గౌడ్, బోయ దేవేందర్, మగుదల రమేష్ గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంశెట్టి భాస్కర్ గుప్తా, సరదాగాళ్ళ సతీష్ గౌడ్, బొడిగ బాలకృష్ణ గౌడ్, సుర్కంటి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- **జిల్లా కోఆర్డినేటర్ బాణాల సుదర్శన్ రెడ్డి**

**నూతనకల్, విశాలభారతి:** చిల్పకుంట్ల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ బాణాల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో చిల్పకుంట్ల గ్రామం నుండి అత్యధిక మెజార్టీ కాంగ్రెస్ కి వచ్చిందని అలాగే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే భువనగిరి పార్లమెంటుతోపాటు నూతనకల్ మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో చేయ గుర్తుపై ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బాణాల సుదర్శన్ రెడ్డి, నూతనకల్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల నాగమల్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏర్పుగొండ సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దింటి మోహన్రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సేవాలాల్ మండల అధ్యక్షుడు పులుసు సైదులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల రమేష్, బిక్కి శ్రీనాథ్, పులుసు రవి, బత్తుల మల్లేష్, , బాణాల మల్లారెడ్డి, బాణాల మోహన్ రెడ్డి, నరేష్, మహేందర్, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చక్కర కర్మాగారాలను తెరిచి రైతులకు కాంగ్రెస్ అండగా నిలుస్తుంది



**బాల్కొండ,విశాలభారతి:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చక్కర కర్మాగారాలను తెరిచి రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన వేల్పూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సా రెడ్డి అధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపు కొరకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడి పనిచేసి గెలిపించుకోవాలని సూచించారు. గత పది సంవత్సరాలుగా కవిత,అరవింద్ ను గెలిపించిన నిజామాబాద్ అభివృద్ధి కొరకు పాటుపడలేదని అన్నారు. జీవన్ రెడ్డిని గెలిపించడం ద్వారా కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఆయనకు కేంద్రమంత్రి పదవితో పాటు నిజామాబాద్ జిల్లాలో మహిళా కళాశాల, ఇంజనీరింగ్ కాలేజ్,పసుపు బోర్డు ఏర్పాటు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్,టౌన్ అధ్యక్షుడు మల్లేష్, నరేందర్,రమణ,రాజేందర్,వై.పి రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు హర్షిత్ గౌడ్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ తోనే దేశాభివృద్ధి



**తొర్రూరు, విశాలభారతి:** ప్రధాని నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని ఆయన చెప్పారు. వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ తరపున ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏండ్ల పాటు పాలించినా దేశానికి చేసిందేమీ లేదని ఆయన మండిపడ్డారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో టెర్రరిజం, నక్సలిజం పూర్తిగా తగ్గిపోయాయన్నారు. తెలంగాణలో 14 నుంచి 15 సీట్లు గెలుస్తామని, మూడోసారి కూడా మోదీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అన్ని రంగాలను అభివృద్ధి చేశామని, చేయాల్సింది ఇంకా ఎంతో ఉందన్నారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ మోసం చేయాలని చూస్తోందని, ఓటర్లు అప్రమత్తంగా ఉండి ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు.తెలంగాణ మరియు వరంగల్ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. సుస్థిర పాలన అందించే సత్తా బీజేపీకే ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి జనసభ రాజస్థాన్ ముఖ్యమంత్రి గౌ'శ్రీ'భజన్ లాల్ శర్మ. బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు,మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు వైవీ రావు, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు 48 గంటల నిబంధన అమలు

- **స్థానికేతరులు, ఓటరు కాని వారు గ్రామాల్లో, వార్డుల్లో ఉండొద్దు**
- **కొత్తవ్యక్తులకు ఇండ్లల్లో, లాడ్జ లనందు ఆశ్రయం ఇవ్వరాదు**
- **జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల సమయం సమీపిస్తున్నందున రానున్న 72 గంటలు ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తామని, ఈనెల 11వ తేదీ నుండి ఎన్నికల రోజైన 13వ తేది వరకు ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 48 గంటల నిభందనలు పటిష్టంగా ఉంటాయని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ తెలిపినారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరగనున్న రోజు ముందు 48 గంటల నుండి నిబంధనల ప్రకారం స్థానికేతరులు, ఓటర్లు కానివారు గ్రామాల్లో, వార్డుల్లో, కాలనీల్లో ఆశ్రయం తీసుకుని ఉండరాదని ఎస్పీ వివరించారు. హోటల్స్, లాడ్జ్ ల నందు కొత్త వ్యక్తులను ఉండనివ్వవద్దు, కొత్త వ్యక్తులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించవద్దు అని కోరారు. 144 సెక్షన్ అమలులో ఉంటుంది, సభలు, సమావేశాలు, ర్యాలీలు అనుమతి లేదు. 5 మంది కంటే ఎక్కువగా గుంపులుగా చేరవద్దు అన్నారు. ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేయవద్దు. ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు సైతం మూసివేయాలని అన్నారు. ఎక్కడ కూడా మద్యం అమ్మవద్దు అని కోరారు. ప్రచారం ముగిశాక ఓటరు కానీ వారు నియోజకవర్గంలో ఉండవద్దు, ఓటర్లను గుంపులుగా వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు తరలించడం నేరం, పోలింగ్ కేంద్రాల వద్ద మొబైల్స్, వాకి టాకీ లలో ప్రచారం చేయవద్దు. పోలింగ్ బూత్ లోపల ఓటు వేసే ప్రక్రియను ఫోటోలు, వీడియో లు తీయవద్దు. దీనిలో భాగంగా 72 గంటల ముందు నుండి ముమ్మరంగా పోలీసు తనిఖీలు నిర్వహిస్తూ గ్రామాలు, పట్టణాలు, వార్డ్స్ నందు నిశితమైన నిఘా ఉంచుతున్నామని, కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పారామిలిటరీ సిబ్బందితో ఏరియా డామినేషన్, ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తున్నామని తెలిపినారు. హోటల్స్, లాడ్జ్ లు, ఆశ్రయ కేంద్రాలు తనిఖీ చేస్తాం అని అన్నారు. కొత్త వ్యక్తుల సమాచారాన్ని పోలీసు వారికి ఇవ్వాలని కోరినారు. జిల్లా అంతటా పటిష్ట నిఘా ఉన్నదని, ఎవ్వరూ గొడవలు పెట్టుకోవద్దని, వాట్సప్, ఫేస్ బుక్, ఇంటర్నెట్ సోషల్ మీడియా నందు అసత్యాలు ప్రచారం చేయవద్దు, అనుమతి లేకుండా గుంపులుగా చెరవద్దు, సమావేశాలు, ర్యాలీ చేయొద్దు అని కోరారు.నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించినా , నిభందనలు ఉల్లంఘించినా కటిన చర్యలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు.



## బిజెపి పార్టీని ఓడించండి

- **ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ ను తిరస్కరించండి**
- **ఇండియా కూటమి బలమైన అభ్యర్థులను గెలిపించండి.**
- **ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య**

**నూతనకల్, విశాలభారతి**: దేశంలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పార్టీ అనుసరించిన ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై, కులం, మతం, భాష పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి చీలికలు సృష్టిస్తున్న బిజెపిని ఓడించాలని, బలమైన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. గుండ్ల సింగారం ఐకెపి వద్ద కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో పదేళ్ల పాలనలో బిజెపి సామాన్యులపై బారలు మోపుతూ కార్పొరేట్ శక్తులకు ఆదాయాన్ని పెంచే చర్యలు చేపట్టారని, దీనితో దేశంలో తీవ్రమైన ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలు పెరిగాయని అన్నారు. ఒకే జాతి, ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకేసారి ఎన్నికలు, ఒకే పార్టీ, ఒకే నాయకుడు అంటూ మనువాద భావజాలాన్ని పెంచి పోషిస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని, ప్రచారాన్ని సాగిస్తూ వ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి బిజెపి పూనుకున్నదని విమర్శించారు. భిన్నాభిప్రాయం వ్యక్తం చేసిన ప్రజాస్వామ్యవాదులపై, జర్నలిస్టులపై, విప్లవకారులపై దాడులు కొనసాగిస్తూ ప్రజా, కార్మిక వ్యతిరేక చట్టాలను చేస్తూ నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేస్తూ ఆదాని, అంబానీలకు అమ్మేస్తున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగం, పేదరికం, అధిక ధరలు మోడీ పాలనలో పట్టిపీడిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు నాయకులు మరికంటి సైదులు, నకరికంటి సంజీవ, శ్రీను, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.,



## నడిగూడెం ఎంపీపీ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కోదాడ, విశాలభారతి:** ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కోదాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ శాఖ తగిలింది. నడిగూడెం మండల ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, స్థానిక కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో వారికి సముచిత స్థానం కల్పిస్తానని ఆమె అన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికలలో రఘువీర్ రెడ్డి గెలుపుకై కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికలలో రఘువీర్ రెడ్డి గెలుపుకై శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. కోదాడ నియోజకవర్గంలోనే నడిగూడెం మండలం ఎంపీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ తీసుకొస్తానని అన్నారు. దేశంలోనే కోదాడ నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకట రెడ్డి, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో డీసీసీ ప్రధాన కార్యదర్శి



**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండలం గాడ్కోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణానికి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా జీవన్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని, 6 ఆరు గ్యారంటీలు ఏదైతే చెప్పమో అది తూచా తప్పకుండ అమలు చేస్తున్నామని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. అనంతరం నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ కి చేతు గుర్తుకే ఓటు వేసి బారి మేజరిటితో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.



## విద్యార్థిని సన్మానించిన కలెక్టర్ వెంకట్రావు

**నూతనకల్, విశాలభారతి:** ఇటీవల విడుదలైన పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలలో 10 జీపీఏ పాయింట్లు సాధించిన మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థిని శాదం అనన్య రెడ్డిని గురువారం కలెక్టరేట్ లో కలెక్టర్ ఎస్ వెంకట్రావు చేతుల మీదుగా మెమొంటోను,ప్రశంస పత్రమును అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో కనబరిచిన ప్రతిభను అలాగే కొనసాగిస్తూ ముందు ముందు అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ జీవితంలో ఉజ్వల భవిష్యత్తుపై ముందడుగు వేయాలని వారు దీవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్,మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారగాని వెంకట్ గౌడ్,ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,విద్యార్థిని తల్లిదండ్రులు,ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి పద్మశాలి సంఘం సభ్యులు



**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండలం చిన్న వాల్గొట్ గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు మాట్లాడుతూ.. మా సంఘా సభ్యులందరం కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇస్తున్నామని, ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమ్మాలో గ్రామ శాఖ అధ్యక్షులు రొండ్ల గోవర్ధన్ రెడ్డి, బడాలా మైపాల్,సాంబారు రమేష్, పాము దామోదర్, వడ్ల గణేష్,వడ్ల దిలీప్,జెల్ల బుచ్చయ్య,సాంబారు హరిదాస్, సాంబారు మహేష్,చిలుక ప్రసాద్,గంగమోహన్, పాము దాసు తదితరులు పాలుగోన్నారు.

## కులాచారి ఆధ్వర్యంలో బీజేపీలో చేరిక



**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండలం జంగిలోడి తాండ, మెట్టు తాండ, నడిమి తాండ బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం బీజేపీ రూరల్ ఇంచార్జి దినేష్ కులాచారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని దినేష్ కులాచారి బీజేపీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కులాచారి మాట్లాడుతూ.. మనమందరం కలిసి కట్టుగా బీజేపీ కమలం గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని గెలిపించుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, రాజేశ్వర్ రెడ్డి, లింబన్న, బాబురావు, రంజిత్, బుమారెడ్డి,కనగందుల గోపి, గోపి, రగు, కాశీరం, మండల గ్రామాల బీజేపీ నాయకులు పాలుగోన్నారు.




# దుబ్బాకలో దుమ్మురేపిన 'నీలం'

- జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం
- రెపరెపలాడిన కాంగ్రెస్ పార్టీ జెండాలు
- ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు
- జోరుగా కార్నర్ మీటింగులు, ర్యాలీలు, రోడ్ షోలు
- ప్రచారంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

**పటాన్ చెరు(దుబ్బాక), విశాలభారతి**

కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దుబ్బాక నియోజకవర్గంలో బుధవారం ప్రచారం నిర్వహించి హోరెత్తించారు.. దుమ్మురేపారు.. దుబ్బాక నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నీలం మధు ప్రచారం జోరుగా సాగింది. రోడ్ షోలు, ర్యాలీలు, కార్నర్ మీటింగులు దుబ్బాక నియోజకవర్గంలో ఉత్సాహంగా కొనసాగాయి. రాయపోలు మండలం అంబేద్కర్ చౌరస్తా నుంచి పలు కాలనీలు, సెంటర్ల మీదుగా రోడ్ షో కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముదిరాజ్ సంఘం, మత్స్యకారులు వినూత్నంగా చేపల వలతో ర్యాలీలో ముందుకు సాగారు. ప్రచార రథంపై దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చేరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. రాయపోల్ కాంగ్రెస్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, గాల్ రెడ్డి, రాయాపోల్ మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

**దౌల్తాబాద్ లో నీలం ప్రచారం..జన నిరాజనం..**

మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ లో చేపట్టిన ప్రచారానికి జన నీరాజనం పలికారు. రాయపోలు నుంచి దౌల్తాబాద్ కు చేరుకున్న ఎంపీ అభ్యర్థి నీలం మధుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రచారం రోడ్ షో కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ లో ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ప్రచార రథంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, స్థానిక ఎంపీటీసీ ఆది వేను,మద్దుల సోమేశ్వర్ రెడ్డి,గాల్ రెడ్డి,మామిడి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నీలం మధును గెలిపిద్దాం..రాహుల్ కు గిఫ్ట్ ఇద్దాం.. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి**

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీకి గిఫ్ట్ ఇవ్వాలని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి పిలుపునిచ్చారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారంలో భాగంగా రాయపోల్ కార్నర్ మీటింగులో ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడారు. దేశం కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ మండుటెండలో దేశమంతా 4500 కిలోమీటర్లు నడిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఉత్తర భారతదేశంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ వేవ్ ఉందని ఇంటెలిజెన్స్, సర్వేలు చెబుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో కూడా మెజారిటీ ఎంపీ స్థానాలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎలాగైతే దుర్మార్గ పాలనను తుదముట్టించామో..ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయ ఢంకా మ్రోగించేందుకు శ్రమించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఒకప్పుడు రాజకీయాలు వేరు, ఇప్పటి రాజకీయాలు భిన్నంగా ఉన్నాయని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని చెప్పారు. ఈ క్రమంలోనే బిసి యువనేత నీలం మధు ముదిరాజ్ కు మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు.



**ఆలోచించి ఓటెయ్యండి..గెలిపించండి: - ఎంపీ అభ్యర్థి నీలం మధు**

భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు, ఉద్యోగాలలో పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు అన్నారు. రైతుల కన్నీళ్ళకు కారకుడైన వ్యక్తి కావాలో.. ప్రజల కోసం సేవ చేస్తున్న వ్యక్తి కావాలో ఆలోచించి ఓటు వేయాలని అని ఆయన కోరారు. రాయపోల్, దౌల్తాబాద్ కార్నర్ మీటింగులలో నీలం మధు మాట్లాడారు. గరీబోళ్ల సంక్షేమం కోసం కాంగ్రెస్ నిలబడితే,బిజెపి మాత్రం ఆదాని, అంబానీల కోసం పనిచేస్తోందన్నారు. దేశంలో ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్న బిజెపి ఈ సారి అధికారంలోకి వస్తే ధరలు ఆకాశాన్ని అంటుతాయని తెలిపారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని, ఉపాధి కూలీలందరికీ మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఉపాధి కూలీలందరికీ 365 రోజులు పని కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు కూడా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏమిచ్చిందని ప్రశ్నిస్తున్న వారు ఇందిరమ్మ హాయంలో ఇండ్లు, భూములు, పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి బాటలు వేసిన విషయాలను గుర్తించుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపించండి..మెదక్ ప్రాంత అభివృద్ధికి పాటుపడతానని నీలం మధు పేర్కొన్నారు.






పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జన జాతర సభలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో టీపీసీసీ కాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్.



## కేసీఆర్ ప్రభుత్వంలోని మైనార్టీలకు సంక్షేమం

**మాజీమంత్రి కేటిఆర్**

**విశాలభారతి,కూకట్ పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయిన్ పల్లిలో ముస్లిం మైనారిటీల సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి కేటిఆర్ మాట్లాడుతూ కేసీఆర్ ఏర్పాటైన 10 సంవత్సరాలలో ముస్లిం మైనారిటీల కోసం ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని, ముస్లిం పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు తొఫా ఇచ్చామని, మరో వైపు అభివృధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాకుండా కూకట్ పల్లి లో అభివృధిని చూసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును రూ.70 వేల పైచిలుకు ఓట్లతో గెలిపించారని, అన్ని వర్గాల వారికి సమానంగా చూసుకున్న ఘనత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే, రాబోయే ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక మైనార్టీలు,పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ లో కాంగ్రెస్ కు ఓటమి భయం

- రామకృష్ణ
- ఎమ్మెల్యే,ఎంపీ రెండు స్థానాలు గెలుస్తాం
- డాక్టర్ వంశ తిలక్

**విశాలభారతి,కంటోన్మెంట్ :** ంటోన్మెంట్ కాంగ్రెస్కు ఓటమి భయం పట్టుకుందని బోర్డు నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం మహేంద్ర హిల్స్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఊసరవెల్లిలా రంగులు మార్చే అభ్యర్థిని ఓటర్లు నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో ఈ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. విశ్వ గురువుగా పేరుగాంచిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తోనే నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నియోజకవర్గంలో కేంద్ర పథకాలే అభివృద్ధికి బాటలు వేసాయని పేర్కొన్నారు. మరోవైపు నియోజకవర్గం అభివృద్ధి కోసం 30 కోట్ల రూపాయల చెల్లించాలి అంటే కెసిఆర్ వినికి తగ్గి, అభివృద్ధిని కొంటూ పరిచారని ఆరోపించారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత కేవలం వర్క్ ఆర్డర్స్ మాత్రమే తీసుకున్నారు తప్ప మరి ఏమి లేదని వివరించారు. మల్కాజ్గిరి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన ఆయన కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు కేటాయించారో తెలుపాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్లో కాంగ్రెస్ ఓటమి భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి రెండుసార్లు ఎన్నికల ప్రచారం కోసం రావడం విడ్డూరమన్నారు. కొడంగల్ కు మాత్రమే రేవంత్ రెడ్డి సీఎం అని, ఆ నియోజకవర్గ అభివృద్ధికి ప్యాకేజీ ఇచ్చారని ఆరోపించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఓటుకు 5000 రూపాయలు పంచుతున్నారని స్పష్టం చేశారు. ఎన్నికల్లో డబ్బులు పంచితే బిజెపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నుండి తప్పుకుంటామని సవాల్ విసిరారు. మల్కాజ్గిరి పార్లమెంట్, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు.

**డబ్బులు పంచుతూ కాంగ్రెస్ ఓటర్లని ప్రభావితం చేస్తోందన్న వంశ తిలక్**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున కొందరు డబ్బులు పంచుతున్నా రని బిజెపి అభ్యర్థి వంశ తిలక్ ఆరోపించారు.స్థానిక గొల్ల కిట్టి కారులో డబ్బులు తీసుకువెళ్లి ఇంటింటికి పంచాంగ అడ్డుకున్నట్లు వివరించారు. రాధికా కాలనీ, సర్వసుకి కాలనీ లో డబ్బులు పంచరని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఇదే విషయం పై పోలీస్ లకు ఫిర్యాదు చేసినట్లు స్పష్టం చేశారు.డబ్బులు పంచితే అదాని,అంబానీ లు దేశానికి ప్రధాని అవుతారు కానీ బీజేపీ సిద్ధంటలకు కట్టుబడి రాజకీయాలు చేస్తుందన్నారు. కంటోన్మెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్ ది క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని ప్రజలు తెలిపారు.

**రాష్ట్రములో బీజేపీ అధ్యక్షులు మారకుంటే అధికారంలోకి వచ్చేవాళ్ళం: వంశ తిలక్**

కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి వంశీ తిలక్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బిజెపి ప్రెసిడెంట్ ను మార్చుకుంటే అధికారంలోకి వచ్చేవాళ్ళమని పేర్కొన్నారు. మరోవైపు కవిత అరెస్టుతో బిజెపిపై నెగెటివ్ పెరిగిందని తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కావాలంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీని గెలిపించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అందించిన దళిత బంధు డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అవినీతి జరిగిన తర్వాతనే టిఆర్ఎస్ నేతలు లాస్య ఇంటి ముందు నిరసన ధర్నా చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ ఎన్నికల్లో సానుభూతి కోసం ఓట్లు వేసే పరిస్థితి లేదని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం తమ ఓటు హక్కును వినియోగించుకుని సరైన అభ్యర్థిని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## పార్లమెంటు ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డి కి భారీ మెజారిటీ తథ్యం

**కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు**

**కూకటి పల్లి,విశాలభారతి:** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు గురువారం 9 వ ఫేస్ లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, అలాగే మల్కాజ్గిరి నుంచి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని కోరారు. మౌలిక సదుపాయాలు కల్పనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఎక్కడా ఇబ్బంది లేకుండా నిధులు కేటాయించి డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, పాతూరి గోపి, వెంకట్ రెడ్డి, కట్టా నరసింగ రావు, భూషయ్య, రాంగోపాల్,గంగూరి శ్రీనివాసరావు, తిలక్, దాశరధి, హనుమంత రావు, వెంకటేశ్వరరావు, పెంచల్ రెడ్డి, మల్లికార్జున్ రావు, బి. శ్రీనివాస్, ఏఎన్జీ రావు, వైబీజీ నాయుడు, ప్రేమానంద్ గౌడ్, రాజు, గణేష్ నాయక్, త్రినాథ్, మెహబూబ్, తిరుపతి, పెద్ది రాజు, శ్రీరామ మూర్తి, ఏసుబాబు, సాంబశివరావు, భారతి, భవాని, లత, రమాదేవి, మల్లికాంబ, విజయ, హేమ, పద్మా రెడ్డి, పద్మవతి, సుబ్బలక్ష్మి, కుమారి, సుకన్య, సంగీత, జాన్ బీ, నగీన, అనురాధ, రాజేశ్వరి, వెంకటలక్ష్మి, కాంతమ్మ, లక్ష్మి, ఎస్.కె మున్ని మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## హామీలు అమలు చేయని కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పండి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు ఓటు హక్కు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపును కాంక్షిస్తూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరులో బుధవారం రాత్రి బిఆరెస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ కూతురు ఆరోనీతో కలిసి ఆ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. క్యామ మల్లేష్ కే ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగేటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు అలవికాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ బొక్కాబోర్లపడటం తథ్యమని అన్నారు.భువనగిరి గడ్డపై బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలనుంచి బీఆర్ ఎస్ పార్టీకి విశేష స్పందన లభిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లబోలు ప్రభువర్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. యాదయ్య, టి. బాలకృష్ణ, శ్రీరాములు, ఎం. భాష, ఎం. శ్రీశైలం, ఎ. వెంకటేష్, బి. వెంకటేష్, ఎన్. నాగరాజు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకటి పల్లి విశాలభారతి:** త్వరలో జరగనున్న చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆల్విన్ కాలనీ డివిజన్ ఇంచార్జి గిరి ప్రసాద్ రెడ్డి తో కలిసి డివిజన్ పరిధిలోని పలు కాలనీలో ముఖ్య నాయకులతో సమావేశమై ఎన్నికల కార్యాచరణ గురించి చర్చించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, సీహెచ్. భాస్కర్, ప్రదీప్ రెడ్డి, అంజయ్య యాదవ్, సిద్ధయ్య, నాగేషగౌడ్, సంతోష్ బిరాదర్, జనార్దన్, పడయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి క్యాలెండర్ అందజేత



**దేవరుప్పుల, విశాలభారతి:** సీతారాంపురం గ్రామంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి రచించిన దేవాలయ రహస్యాలు ఉగాది తెలుగు క్యాలెండర్ ను ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉగాదితో మొదలయ్యే క్యాలెండర్ సనాతనమైన క్యాలెండర్ ప్రామాణికమైనదని, అందరూ చైత్రమాసం మొదటి నెల నుండి ప్రారంభమయ్యే క్యాలెండర్ వాడాలని,అలాగే మన పెద్దలు నిర్మించినటువంటి దేవాలయాలు వాటి యొక్క రహస్యాలు దేవాలయంలో ఉన్నటువంటి విధి విధానాలు గొప్ప ఆధ్యాత్మిక రహస్యాలు క్రోడీకరించి రాసినటువంటి ఇంతవరకు దేవాలయములో ఇంత గొప్ప అర్థము భావము ఉందనీ ఎక్కడ చదవని సనాతన వివరంతో పాటు కొబ్బరికాయ ,హారతి కర్పూరం, పూజ విధానాలను మొత్తం దైవ నిజ భావంతో క్రోడీకరించిన దేవాలయ రహస్యములు గ్రంధాన్ని కొన్నే ఉపేందర్ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కి అందజేశారు.

## మహిళలకు రక్షణ కావాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలి

- పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే యశస్విని



**దేవరుప్పుల, విశాలభారతి:** సీతారాంపురం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాడ వాడలా ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలను ఓటునభ్యర్థించిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి.ముందుగా గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారిని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.మహిళలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అందరికీ అందేలా చేసే బాధ్యత నాదని,మీ అందరిని కాపాడుకునే బాధ్యత మాదని, వచ్చే నెల ఆగస్ట్ 15 లోపు రైతులందరికీ కచ్చితంగా రుణమాఫీ చేసే బాధ్యత సిఎం రేవంత్ రెడ్డిదని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసిందని,సిఎం రేవంత్ రెడ్డి ఎక్కడా కూడా వెనుకడుగు వేయకుండా ఆరు గ్యారెంటీలను అందరికీ అందేలా చేసిందని,బిజేపీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని,బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారని, రాజ్యాంగాన్ని మారుస్తారని,ఓటు హక్కును రద్దు చేస్తారని,దేశ భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని,మహిళలకు రక్షణ కావాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని,తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని,కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెలా రతన్,మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల సురేష్ బాబు,కాసారపు ధర్మారెడ్డి,ఓడపెల్లి రవీందర్, దావేర అనిల్,బోనగిరి యకస్వామి పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ కాంగ్రెస్ లోకి వలసలు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన శ్రీ గణేష్

**విశాలాభారతి,కంటోన్మెంట్:** కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ లోకి వలసలు సాగుతున్నాయి.ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ సమక్షంలో మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో హస్తం గూటికి చేరారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధి 150 డివిజన్లోని మహిళలు పెద్ద ఎత్తున ఈ రోజు పార్టీ క్యాంపు కార్యాలయంలో అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రేణుక, భవాని,మంజుల,జయమని, తదితరులు పార్టీలో చేరారు.



## కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడిగా నల్ల యాదగిరి

**దేవరుప్పుల, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వీవర్స్ సెల్ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ చేతుల మీదుగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ వీవర్స్ సెల్ అధ్యక్షుడుగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ నాయకుడు నల్ల యాదగిరికి నియామక పత్రం అందజేసిన జనగామ జిల్లా వీవర్స్ సెల్ అధ్యక్షుడు సామల పరమేశ్వర్. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన ఎంఎల్ఏ యశస్విని రెడ్డికి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డికి, మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి మాట్లాడుతూ మండలంలో ఉన్న పద్మశాలి కులస్తుల సమస్యలు తెలుసుకుని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని,పద్మశాలిలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని కడియం కావ్యకు గంప గుత్తగా ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందుల భాస్కర్, కామిని శ్రీనివాస్, గుమ్మడవెల్లి శ్రీను, రచ్చ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.



## మాటల్లోనే కాంగ్రెస్ గ్యారంటీలు చేతల్లోలేవు

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

**నూతనకల్, విశాలభారతి:** హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గెలిచిన తర్వాత హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలన్నింటిని యధావిధిగా కొనసాగించకుండా ఆ పథకాలన్నింటికి స్వస్తి పలకడంతో పాటు వారు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన పథకాలను సైతం అమలు చేయలేదని విమర్శించారు. గురువారం మండల పరిధిలోని యడవెల్లి లో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలు కానీ హామీలతో ప్రజలను మభ్య పెట్టిన కాంగ్రెస్ పార్టీ, .ఇంతగా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.మళ్లీ బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో అధికారంలోకి రావడం ఖాయమని ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ తాము అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ నాయక్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు, ఎర్రపహాడ్ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు,నాయకులు చూడి , బత్తుల విజయకుమార్,బత్తుల విద్యాసాగర్, లింగారెడ్డి,కొచ్చర్ల బాబు, సురేందర్ నాయక్, నర్సింగ్ నాయక్,బిక్కి బుచ్చయ్య గౌడ్ నాగు నాయక్, మొగుళ్ళ వెంకన్న మహేశ్వరం మల్లికార్జున్ అనిల్, కనకటి శ్రావణ్, బోయిని మహేష్ రాజు,మోజేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

**భీమదేవరపల్లి విశాల భారతి** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వేలు చాలా రాజేందర్ రావు గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మండలాలలోని గ్రామాల్లో పర్యటిస్తూ కరీంనగర్ ఎంపీగా రాజేందర్ రావు ని గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. పేదలకు ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందిందన్నారు. పది సంవత్సరాలు పాలించిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ బడా కంపెనీలకు కొమ్ము కాస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నాల వినోద్, బొల్లంపల్లి ప్రకాష్, బూసమల రాజు, రవి, జగదీష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ

**మరిపెడ, విశాలభారతి:** ఎలమంచిలి తండా గ్రామ పంచాయతీలో మొహబ్బత్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ కు మద్దతుగా గ్రామ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ మన గిరిజన జాతులకు ఆ రోజుల్లో రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ పార్టీ మనమందరము ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే డాక్టర్ రామచంద్ర నాయక్ భారీ మెజార్టీతో గెలిపించాము. అదే ఉత్సాహంతోటి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరము కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అనతి కాలంలోనే ప్రజల దగ్గరికి చేర్చిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించినప్పుడే ,మనకు అధిక బలం అవుతాడని .మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతాడని ఇంటింటి ప్రచారంలో ఎలమంచిలి తండా గ్రామ నాయకులు కార్యకర్తలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలమంచి తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు భానోత్ వీరన్న నాయక్, గ్రామ సీనియర్ నాయకులు బద్రు నాయక్ , బుఖ్య దమ్లా నాయక్, బానోతు హుస్సేన్ నాయక్ ,రవి ,లాల్ సింగ్ నాయక్ ,రమేష్ నాయక్, కిషన్ నాయక్, వెంకన్న, రమేష్, సికిందర్, తదితరులు పాల్గొన్నారు.



## సొంత గుటికి చేరుకున్న మల్లు జగన్నాథరెడ్డి

**కోదాడ, విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ 18వ వార్డు అధ్యక్షులు మల్లు జగన్నాథరెడ్డి పార్టీ అధ్యక్ష పదవికి, సభ్యత్వానికి రాజీనామా చేశారు. గురువారం కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్ రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, ఎర్నేని బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లు జగన్నాథ రెడ్డి మాట్లాడుతూ చాలాకాలం తర్వాత మరలా తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కోదాడ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి తోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలి రూ.400 కల్పిస్తాం

- ముత్యాల సునీల్ కుమార్....

**బాల్కొండ,విశాలభారతి:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలి రూ.400 కల్పిస్తామని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆయన వేల్పూర్, అంక్సాపూర్, వెంకటాపూర్, కోమన్ పల్లి,లక్కోర గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులను, అలాగే చేయబోయే పనుల గురించి వివరించారు. రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, దామోదర్ గౌడ్,గౌరాయి నరేందర్,ఇంచార్జ్ హరి కిషన్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆత్మరం,గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**సూర్యాపేట, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని 10 వ వార్డ్ కాంగ్రెస్ ఇన్చార్జి చింత జానకి విల్సన్,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జెర్రిపోతుల సందీప్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో 10 వ వార్డ్ లో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం, దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో చింత వెంకన్న, పొట్టేపాక లక్ష్మణ్ , చెరుకుపల్లి అఖిల్,చెరుకుపల్లి నాగరాజు, చెరుకుపల్లి కిరణ్, లోడే నరేష్ గంగాధర జానయ్య, తుటిపల్లి జానయ్య పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ఇంటింటా ప్రచారం

- వెంకట్రాంపురం గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కోదాడ, విశాలభారతి:** మునగాల మండలం వెంకట్రామపురం, బరకత్ గూడెం, కొక్కిరేణి గ్రామలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీ తీసుకొని రావాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. వెంకట్రామాపురం గ్రామానికి చెందిన బి ఆర్ యస్ పార్టీకి చెందిన లచ్చిమల్ల శోభన్ బాబు, గోపతి ఆశయ్య, తోళ్ల రాంబాబు, బిజెపి నాయకులు జిల్లేపల్లి రామక్రిష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మొత్తం గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కీత రమేష్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, భాగస్వామ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కడియం కావ్యను భారీ మెజారిటితో గెలిపించాలి

- కాంగ్రేస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ పెద్ద మల్లారెడ్డి

**దేవరుప్పుల విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ పెద్ద మల్లారెడ్డి సింగరాజుపల్లి గ్రామంలోని ప్రచారంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చాటాలనీ,కడియం కావ్యకి అఖండ మెజారిటీ అందించాలని, గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత మాదని, ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేస్తారని, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే గ్రామాల అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి తుంగలోకి తొక్కుతారని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులు హరిగోసపడ్డారని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని దళిత సమాజాన్ని మోసం చేశారని, దళితులకు మూడెకరాల భూమి అని సెంటు భూమి ఇవ్వకుండా, దళితుల భూములను గుంజుకున్నారని, బిఆర్ఎస్ చేసిన తప్పిదాలే రైతులకు శాపంగా మారిందని, కమిషన్ల కక్కుర్తితో రిజర్వాయర్లు వరద కాలువలు పూర్తి చేయలేదని, రిజర్వాయర్ పనులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగు మీరు అందించే బాధ్యత మాదని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండ చిన్న మల్లారెడ్డి, కొంగరి రాములు, అటికం నర్సయ్య, జోగు మల్లయ్య, కత్తుల సంపత్ రెడ్డి, బత్తిని రాములు, రచ్చ సోమయ్య, జాటోత్ చంద్రయ్య, జోగు నర్సయ్య, నల్ల పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్ రెడ్డి విజయాన్ని ఏ శక్తి అడ్డుకోలేదు

**పాలకీడు, విశాలభారతి:** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నాడు నరసయ్య గూడెం లో జరిగిన ఇంటింటికి ప్రచారంలో వారు మాట్లాడుతూ.. రఘువీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మిత్రపక్షాల కార్యకర్తలు కృషి చేయాలని, మతతత్వ,, కార్పొరేట్ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని, బిఆర్ఎస్ కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టేనని, మోడీ నిరంకుశ పాలనకు చరమగీత పాడి ఇండియా కూటమిని గెలిపిద్దామని కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సిపిఐ సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపును మతతత్వ శక్తులు , దానికి పరోక్షంగా సహకరించే శక్తులు అడ్డుకోలేవని, దేశ ప్రజలను మోసం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పదేళ్ల మోడీ పాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాయని , కులాలు, మతాల మధ్య చిచ్చులు పెడుతూ పబ్బం గడుపుకుంటున్నారని వారికి తగు బుద్ధి చెప్పి దేశ ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం ఆరాటపడే ఇండియా అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

## నివాళులర్పించిన తాటిపల్లి మహేష్



**దేవరుప్పుల, విశాలభారతి:** కడవెండి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రేషపెల్లి నర్సయ్య 75 అనారోగ్యంతో పరామపదించగా వారి భౌతిక దేహానిపై కడవెండి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్ పార్టీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి సతీమణి లక్ష్మీ వారి కుమారులు వెంకన్న, యాకన్న లను పరామర్శించి, ఓదార్చి, వారికి మనోధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక రత్నాకర్ రెడ్డి, ఎండి మజార్ పాషా, సుడిగెల హనుమంతు, మైనాల బక్కాజీ, మునగాల లక్ష్మీనారాయణ, పెద్ది రవీందర్, పంతం సోమయ్య, పెద్ది సత్యనారాయణ, దుబ్బాక యాదయ్య, పెద్ది వెంకన్న, ఉడుత రాజకుమార్, దరగాని రాములు, భాషిపాక రాములు, నల్ల ఉపేందర్, బండి కొండయ్య, మైనాల కిష్టయ్య, ఉతేపు సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రపతి చేతుల మీదుగా చిరుకు పద్మవిభూషణ్



రిపబ్లిక్ ఆఫ్ ఇండియా రెండవ అత్యున్నత పౌర పురస్కారం 'పద్మవిభూషణ్' అవార్డుల ప్రదాన వేడుక నేడు (మే 9, 2024) దిల్లీలో జరిగింది. ఈ వేడుకలో పద్మవిభూషణ్ గ్రహీత, టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి.. ఆయన కుమారుడు రామ్ చరణ్, ఉపాసన పాల్గొన్నారు. మెగాస్టార్ చిరంజీవి ప్రతిష్టాత్మక అవార్డు అందుకునే సమయంలో చరణ్ ఉపాసన దంపతులు ఈ సందర్భాన్ని ఎంతో ఆనందంగా సెలబ్రేట్ చేసుకోవడం తాజాగా రిలీజైన వీడియోలో కనిపిస్తోంది. చిరంజీవితో పాటు విలక్షణ నటి వైజయంతిమాల కూడా ఈ అవార్డును అందుకోవడం విశేషం. ఈ ఏడాది జనవరిలో అవార్డు గ్రహీతల పేర్లను ప్రకటించారు. నేడు పురస్కారాలను అందుకున్నారు. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి ఈ వేడుక కోసం ఎంతో హుందాగా ముస్తాబై వచ్చారు. సూట్‌లో ఆయన జెంటిల్మన్ ని తలపించారు. భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీజీ, అమిత్ షా సహా ఎందరో దిగ్గజాలు కొలువు దీరి ఉండగా వారందరికీ గౌరవపూర్వకంగా నమస్కరించిన మెగాస్టార్ వేదిక వద్దకు ఎంతో హుందాగా నడుచుకుంటూ వెళ్లారు. అక్కడ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. అనంతరం తాను అశీనుడైన సీట్ వద్దకు వెళుతున్న దృశ్యాలు ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. ఈ వేడుక కోసం మెగా కుటుంబం ఇంతకుముందే రాజధాని నగరానికి విచ్చేసింది. చిరంజీవి, రామ్ చరణ్ ఇంతకుముందే ఢిల్లీ విమానాశ్రయం నుండి నిష్క్రమించిన వీడియో, ఫోటోలను X (గతంలో ట్విట్టర్ అని పిలుస్తారు) లోని అనేక అభిమానుల పేజీలు షేర్ చేయగా వైరల్ అయ్యాయి. అలాగే చిరంజీవి ఢిల్లీకి వచ్చేందుకు మెగాస్టార్, ఆయన కుటుంబీకులు తన ప్రైవేట్ జెట్ ఎక్కిన వీడియోలు ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఆ వీడియోలో చిరంజీవి బ్లాక్ టీ షర్ట్, బ్లూ డెనిమ్ ధరించగా, రామ్ చరణ్ బ్లూ డెనిమ్ షర్ట్, బ్లాక్ ప్యాంట్ ధరించాడు. చిరంజీవిసురేఖ దంపతులు, రామ్ చరణ్ ఉపాసన దంపతులు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు వేడుకకు హాజరయ్యారు. గత నాలుగు దశాబ్దాల్లో భారతీయ సినీయవనికపై .. ముఖ్యంగా తెలుగు చిత్ర పరిశ్రమపై చిరంజీవి ప్రభావం అసాధారణమైనది. 150 చిత్రాలకు పైగా సినిమాల్లో నటించిన మేటి నటుడు ఆయన. సుప్రీంహీరోగా, మెగాస్టార్‌గా ఆయన అభిమానుల గుండెల్లో కొలువై ఉన్నారు. వృత్తి లో అచంచలమైన అంకితభావం, అభిరుచి, గొప్ప నిబద్ధత చిరంజీవిని సౌత్ ఇండస్ట్రీలో సూపర్ స్టార్ ని చేసాయి. నటనలో శిఖరం ఎత్తుకు ఎదిగిన చిరంజీవి తెలుగు సినీపరిశ్రమలో పెద్దన్న పాత్రను పోషిస్తున్నారు. నిజమైన సేవకుడు: ఆపదలో నేను సైతం అంటూ ఆదుకునే గొప్ప సామాజ సేవికుడిగాను చిరంజీవికి గుర్తింపు ఉంది. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్ సేవలతో పాటు, ఎందరికో తెలియని గుప్త దానాలను చిరంజీవి చేసారు. అలాగే కరోనా క్రైసిస్ సమయంలో 60 కోట్లు పైగా సొంత డబ్బును ఖర్చు చేసి ఆక్సిజన్ సిలిండర్లు సహా ఎందరికో ప్రాణదానం కోసం అవసరమైన బెడ్లు ఏర్పాటు చేసారు. ఎందరికో ఆర్థిక సహాయం అందించారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ప్రస్తుతం ఫాంటసీ డ్రామా 'విశ్వంభర' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రానికి మల్లిడి వశిష్ట దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష కథానాయిక. ఇక ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తున్నారని టాక్.





రాజశ్యామల బ్యానర్‌పై తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెంబరు - 2 చిత్రం మహేంద్రగిరి వారాహి. ఈ చిత్ర గ్లిమ్స్ ను ఇటీవల ప్రముఖ దర్శకుడు క్రిష్ విడుదల చేశారు అలాగే గ్రిమ్స్ ఆసక్తికరంగా ఉందని తన ట్విట్టర్ ఖాతాలో టాలెంటెడ్ యాక్టర్ విశ్వక్ సేన్ పోస్ట్ చేశారు, గ్లిమ్స్ కు విశేష స్పందన లభించింది.

లేటెస్ట్ గా మహేంద్రగిరి వారాహి సినిమాలో విలక్షణ నటుడు బ్రహ్మానందం నటిస్తున్నట్లు చిత్ర దర్శకుడు సంతోష్ జాగర్లపూడి, నిర్మాత కాలిపు మధు వెల్లడించారు. మహేంద్రగిరి వారాహి స్క్రిప్ట్ అద్భుతంగా నచ్చి బ్రహ్మానందం ఈ సినిమా చేయబోతున్నారని, త్వరలో మొదలుకాబోయే షెడ్యూల్ లో బ్రహ్మానందం పాల్గొనబోతున్నారని చిత్ర దర్శకులు సంతోష్ జాగర్లపూడి తెలిపారు. మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమాను రూపొందిస్తున్నామని చిత్ర నిర్మాత కాలిపు మధు తెలిపారు. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.

## సుమంత్ మహేంద్రగిరి వారాహిలో హాస్య బ్రహ్మ బ్రహ్మానందం !!!

## సల్మాన్ ఖాన్ జోడిగా రశ్మిక మందన్న

స్టార్ హీరోయిన్ రశ్మిక మందన్న వరుస అవకాశాలతో పాన్ ఇండియా స్థాయిలో దూసుకెళ్తోంది. పుష్ప 2 సినిమాతో దేశవ్యాప్తంగా రశ్మిక గుర్తింపు తెచ్చుకుంది. ఆమెకు తెలుగుతో పాటు హిందీలో భారీ ఆఫర్స్ దక్కుతున్నాయి. యానిమల్ బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా మారింది రశ్మిక మందన్న. ఆమె తాజాగా మరో బిగ్గెస్ట్ మూవీ దక్కించుకుంది. సల్మాన్ ఖాన్ హీరోగా దర్శకుడు ఏఆర్ మురుగదాస్ రూపొందిస్తున్న సికిందర్ సినిమాలో రశ్మిక హీరోయిన్ గా ఎంపికైంది. మేకర్స్ ఈ విషయాన్ని ఈ రోజు అనౌన్స్ చేశారు. సికిందర్ సినిమాలో సల్మాన్ ఖాన్ జోడిగా నటించేందుకు రశ్మిక మందన్నకు అహ్వానం పలుకుతున్నాం. ఈ జంట ఆన్ స్క్రీన్ మ్యాజిక్ త్వరగా చూడాలని కోరుకుంటున్నాం. వచ్చే ఈద్ పండక్కి తెరపై సల్మాన్, రశ్మిక జంట తెరపైకి వస్తారు. అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ సినిమా దక్కడంపై రశ్మిక మంందన్న ఇన్ స్టాగ్రామ్ లో స్పందించింది. నా నెక్ట్ మూవీ అప్డేట్ చెప్పమని ఫ్యాన్స్ తరుచూ అడుగుతుంటారు. సల్మాన్ సరసన సికిందర్ మూవీలో నటించే అవకాశం దక్కడాన్ని గౌరవంగా, గర్వంగా భావిస్తున్నా. అని పోస్ట్ చేసింది. ప్రస్తుతం పుష్ప 2 షూటింగ్ లో ఉన్న రశ్మిక ఈ ఆగస్టు 15న శ్రీవల్లిగా మరోసారి స్క్రీన్ మీద మ్యాజిక్ చేయబోతోంది. ఆమె గర్ల్ ఫ్రెండ్ అనే ఫీమేల్ ఓరియెంటెడ్ మూవీలోనూ నటిస్తోంది. రశ్మిక అందుకుంటున్న అవకాశాలు చూస్తుంటే ప్రస్తుతం ఆమె బిగ్గెస్ట్ పాన్ ఇండియా హీరోయిన్ అనుకోవచ్చు..

## "వీడీ 14" అనౌన్స్ మెంట్



హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్, ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ కాంబోలో క్రేజీ ప్రాజెక్ట్ వీడీ 14 అనౌన్స్ అయ్యింది. ఇవాళ విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్ ను ప్రకటించారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. వీడీ 14 అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. బీటలు వారిన పంట పొలాల్లో రాతిపై చెక్కిన వీరుడి విగ్రహం ఉంది. దాని మీద ది లెజెండ్ ఆఫ్ ది కర్స్డ్ ల్యాండ్ అని రాసి ఉంది. ఆయన జీవిత కాలం 1854 నుంచి 1878గా పేర్కొన్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. 'డియర్ కామ్రేడ్', 'ఖుషి' వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్, విజయ్ కలిసి చేస్తున్న మూడో చిత్రమిది. 'టాక్సీవాలా' లాంటి సూపర్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యన్ ఈ సినిమాతో మరోసారి కలిసి పనిచేస్తున్నారు.


## 'కన్నప్ప' సెట్‌లో అడుగు పెట్టిన ప్రభాస్



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అక్షయ్ కుమార్, మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్‌కుమార్ వంటి వారు కన్నప్ప సెట్‌లో అడుగు పెట్టి షూటింగ్‌లను పూర్తి చేశారు. ఇక ఇప్పుడు పాన్ ఇండియ హీరో డార్లింగ్ ప్రభాస్ అధికారికంగా సెట్‌లోకి అడుగుపెట్టారు. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఈ కన్నప్పను మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శివుని భక్తుడైన భక్త కన్నప్ప అచంచలమైన భక్తిని, విశ్వాసాన్ని చూపించబోతున్నారు. "కన్నప్ప"లో ప్రఖ్యాత హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ షెల్డన్ చౌ, యాక్షన్ డైరెక్టర్ కెచా ఖంపక్డీతో సహా ఆకట్టుకునే అద్భుతమైన టీం పని చేస్తోంది. ఆకర్షణీయమైన విజువల్స్, అద్భుతమైన కథ, కథనాలతో ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## దేవరకొండ, దిల్ కాంబినేషన్ లో పాన్ ఇండియా మూవీ




స్టార్ హీరో విజయ్ దేవరకొండ మరోసారి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్నారు. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మాతలుగా విజయ్ తన కొత్త సినిమాను ప్రకటించారు. 'రాజా వారు రాణి గారు' సినిమాతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీసీ సంస్థలో వస్తున్న 59వ చిత్రమిది. భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ఈ సినిమా రూపొందనుంది. ఈ రోజు విజయ్ దేవరకొండకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సినిమాను ప్రకటించారు. అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ లో విజయ్ కత్తి పట్టుకుని, వయలెంట్ మోడ్ లో ఉన్నట్లు చూపించారు. 'కత్తి నేనే, నెత్తురు నాదే, యుద్ధం నాతోనే..' అనే క్యాప్షన్ రాశారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో ఈ సినిమా తెరకెక్కనుంది. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన కాస్ట్ అండ్ క్రూ వివరాలు తెలియజేయనున్నారు.

## నేను బాగా ఏడిస్తే ఆ ఛాన్స్ వచ్చింది : కాజల్

పెళ్లి తర్వాత కూడా కాజల్ అగర్వాల్ వరుస సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. తల్లి అయిన తర్వాత లేడీ ఓరియంటెడ్ సినిమాలకు ఈ అమ్మడు ఓకే చెబుతోంది. తాజాగా ఈ అమ్మడు నటించిన సత్యభామ విడుదల అవ్వబోతుంది. లేడీ ఓరియంటెడ్ సినిమాగా రూపొందిన సత్యభామ ప్రమోషన్ లో కాజల్ పాల్గొంటుంది. d సత్యభామ ప్రమోషన్ లో భాగంగా అలీతో సరదాగా ప్రోగ్రాంకి హాజరు అయ్యింది. ఆ సందర్భంగా అలీ తో కాజల్ పలు విషయాల గురించి మాట్లాడింది. ముఖ్యంగా తన మొదటి సినిమా ఆఫర్ మరియు ఆ సమయంలో తాను చేసిన ఆడిషన్స్ గురించి కాజల్ అగర్వాల్ సరదా విషయాన్ని చెప్పకొచ్చింది. తేజ దర్శకత్వంలో లక్ష్మి కళ్యాణం సినిమాలో ఎలా ఛాన్స్ వచ్చింది అంటూ అలీ ప్రశ్నించిన సమయంలో కాజల్ సమాధానమిస్తూ... తేజ గారు నా ఫోటో చూసి ఆడిషన్స్ కి పిలిచారు. ఆడిషన్స్ లో నన్ను ఏం అడుగుతారా అని నేను ఎదురు చూశాను. ఆ సమయంలో నన్ను ఏడవమని చెప్పాను. రీజన్ లేకుండా, ఏడ్చే ఫీలింగ్ లేకుండా ఎలా ఏడవడం అనుకున్నాను. అప్పుడు మా నాన్న నా వద్దకు వచ్చి నేను ఏడ్చే ఒక విషయాన్ని చెప్పారు. అప్పుడు నాకు ఏడుపు వచ్చింది. నేను బాగా ఏడ్చాను అని తేజ గారు లక్ష్మి కళ్యాణం సినిమాలో ఛాన్స్ ఇచ్చారంటూ కాజల్ సరదాగా చెప్పకొచ్చింది. హీరోయిన్ లను తేజ గారు ఎంపిక చేసే విధానం చాలా విభిన్నంగా ఉంటుందని కాజల్ పేర్కొంది. గత ఏడాది భగవంత్ కేసరి సినిమాతో హిట్ కొట్టిన కాజల్ అగర్వాల్ మరో విజయాన్ని సత్యభామ సినిమాతో దక్కించుకోబోతున్నట్లుగా నమ్మకంగా ఉంది. ఈ సినిమా హిట్ అయితే ముందు ముందు కాజల్ నుంచి వరుసగా లేడీ ఓరియంటెడ్ సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.